JAYABHERIDAILY.COM

ప్రభాత

# జయభేరి

తెలుగు దినపత్రిక

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

మేడ్చల్ - మల్కాజిగిరి | ఆదివారం 26-10-2025

Medchal - Malkajgiri | Sunday 26-10-2025

jayabherinews

సంపుటి : 02 | సంచిక : 149 | పేజీలు : 8 | వెల : 5

Vol. 02 | Issue 149 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889
call me

jayabheripaper@gmail.com





## కర్నూలు బస్సు ప్రమాదం మిస్టరీ వీడింది..

బైకే బాంబ్‌లా పేలింది..! బస్సునూ కాల్చేసింది..! బైకర్ శివశంకర్ చనిపోయే ముందు అతనితో కనిపించిన ఎర్రిస్వామిని అదుపులోకి తీసుకుని విచారించిన పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. బస్సు పాలిట బైక్ ఎలా బాంబ్‌గా మారిందో వివరించారు. మరోవైపు వి.కావేరీ ట్రావెల్స్‌పై కేసులు నమోదవుతున్నాయి.

కర్నూలు బస్సు ప్రమాదం బైక్‌ను లాక్కెళ్లడంతోనే జరిగిందని తేల్చేశారు పోలీసులు. బస్సు స్పాట్‌కి రాకముందే బైక్ యాక్సిడెంట్ జరిగిందని... ఆ బైక్‌ను బస్సు 200 మీటర్ల వరకు లాక్కెళ్లడంతో పెట్రోల్ ట్యాంక్ లీకై... రోడ్డు రాపిడికి మంటలు చెలరేగాయని క్లారిటీ ఇచ్చారు. బైక్‌పై నుంచి కిందపడ్డ వెంటనే శివశంకర్ స్పాట్ డెడ్ అయ్యాడని వెల్లడించారు. అతని వెంట బైక్‌పై వెళ్లిన ఎర్రిస్వామి స్వల్పగాయాలతో ప్రమాదం నుంచి తప్పించుకోగా... రోడ్డు మధ్యలో పడివున్న బైక్‌ను పక్కకు లాగుదామనుకునేలోపే బస్సు వచ్చి లాక్కెళ్లిందని పోలీసుల విచారణలో తేలింది. ఓ ఫ్యామిలీ ఫంక్షన్ కోసం ఎర్రిస్వామిని కర్నూలు జిల్లా డోన్‌లో దింపేందుకు శివశంకర్ వెళ్లగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అసలే మంటలు... లాట్స్‌లో వందలాది మొబైల్స్ ఫోన్స్ ఉండటం కూడా ప్రమాద తీవ్రతను పెంచింది. పెద్దఎత్తున మంటలు వ్యాపించి కొన్ని నిమిషాల్లోనే అంతా జరిగిపోయింది. మంటల నుంచి తప్పించుకోలేక 19 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే బైకర్ శివశంకర్ మద్యం మత్తులో ఉన్నాడా అంటే అప్పుడే చెప్పలేం అంటున్నారు పోలీసులు. ప్రమాదానికి ముందు ఓ పెట్రోల్ బంక్‌లోకి వెళ్లిన శివశంకర్ బైక్‌ను కాస్త నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయడం చూస్తే మద్యం సేవించినట్లే అనిపిస్తోందని ప్రశ్నించగా... పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చాక పూర్తి వివరాలు వెల్లడిస్తామంటున్నారు. బస్సులో అంతగా మంటలు చెలరేగడం, అంతమంది ప్రాణాలు కోల్పోడానికి కారణాలు చూస్తే..

**బైక్ ఆయిల్ ట్యాంక్ క్యాప్ ఓపెన్‌గా ఉండటం:** రోడ్డుపై పడి ఉన్న బైక్‌ను బస్ 200మీటర్లు ఈడ్చుకెళ్లింది. ఆసమయంలో బైక్ పెట్రోల్ ట్యాంక్ క్యాప్ ఓపెన్ అయింది. పెట్రోల్ ఎగచిమ్మడంతో మంటలు చెలరేగాయి.

...మిగతాది 2 లో

## కవిత బ్యాక్ స్టెప్



ఇటీవల కాలంలో తరచూ ఏదో విషయం మీద మాట్లాడుతూ.. తెలంగాణ రాజకీయాలలో సంచలనంగా మారారు కల్వకుంట్ల కవిత. కెసిఆర్ కుమార్తె ట్యాగ్ లైన్ తో రాజకీయాల్లోకి వచ్చిన ఆమె.. ఇప్పుడు ఏకంగా సొంతంగా ఎదగడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. త్వరలోనే ఆమె జాగృతి జనం బాట ద్వారా ప్రజలతో మమేకం అవ్వడానికి ఆరాటపడుతున్నారు. ప్రజల కష్టాలు తెలుసుకోవడానికి ఆమె అడుగులు వేస్తున్నారు.

జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 25 : జాగృతి ఆధ్వర్యంలో ఆమె ఈ కార్యక్రమం చేపడుతున్నట్టు ప్రకటించారు.కవిత చెప్పినట్టుగా జాగృతి అనేది రాజకీయ సంస్థ కాదు. రాజకీయ పార్టీ అంతకంటే కాదు. తెలంగాణ ఉద్యమంలో జాగృతి ఆధ్వర్యంలోనే కవిత కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత జాగృతి విషయంలో కవిత అంత వేగంగా అడుగులు వేయలేకపోయారు. అన్నిటికంటే ముఖ్యంగా జాగృతి కార్యకలాపాలను విస్తృతంగా నిర్వహించలేకపోయారు. ముఖ్యంగా పార్లమెంట్ సభ్యురాలిగా గెలిచిన తర్వాత అప్పటివరకు జాగృతిలో పనిచేసినవారు తమకు ఎదుగుదల లేక ఇతర వ్యాపకాలు చూసుకున్నారు. గులాబీ పార్టీలో విభేదాలు రావడంతో కవిత తన దారి తాను చూసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ లోగానే గులాబీ పార్టీ ఆమెను బయటకు పంపించింది. దీంతో గులాబీ పార్టీ ద్వారా తనకు లభించిన ఎమ్మెల్సీ పదవిని కూడా ఆమె వద్దనుకున్నారు. స్పీకర్ ఫార్మేట్‌లోనే రాజీనామాను పంపించారు. అయితే ఇంతవరకు స్పీకర్ ఆ రాజీనామాను ఆమోదించలేదు. రాజకీయంగా సొంతంగా అడుగులు వేయాలని కవిత ప్రయత్నిస్తున్న నేపథ్యంలో.. జాగృతి జనం బాట పేరుతో ఆమె ఒక కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నారు. ఈ నేపథ్యంలో కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కొత్త పార్టీ పెట్టే విషయంలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. " జాగృతి పార్టీగా మారడం పెద్ద విషయం

...మిగతాది 2 లో

## రైతన్నలపై దెబ్బ మీద దెబ్బ



రైతన్నలపై దెబ్బ మీద దెబ్బ పడింది. ఆరుగాలం కష్టించి పండించుకున్న పంటను ఆరబోసుకుందామంటే వరుణుడు ఆగ్రయించాడు. వాతావరణ మార్పుల వల్ల కురిసిన వర్షాలకు రోడ్లపై ఆర పోసుకున్న ధాన్యం తడిసి ముద్దయింది.

జయభేరి, మహబూబ్ నగర్ : కోత కోయని వరి పంట నేలవైపులు చూస్తోంది. పెట్టుబడి పెట్టి, నిత్యం పంటనే జీవనాధారంగా భావించిన రైతన్నకు నష్టమే ఏర్పడింది. వచ్చిన దిగుబడులను ఆరబోసుకొని అమ్ముకుందామంటే వర్షం దెబ్బ కొట్టింది.ఆరబోసుకున్న దాని వర్షం నీటితో తడిసిపోయి మొలకెత్తగా, కోతుకో లేని వరి పంటలు వర్షం దాటికి నేల చూపులు చూస్తున్నాయి. వర్షం ప్రభావంగా జిల్లా వ్యాప్తంగా దీపావళి రోజు కురిసిన వర్షాలకు అంతటా పండుగ సంబరాలు జరుపుకుంటుంటే, అన్నదాతలు మాత్రం లబో దిబో అంటున్నారు. కాపాడుకున్న వరి ధాన్యాన్ని ఆరబోసుకొని అమ్ముకుందామంటే అకాల వర్షాలు తమను నిండా ముంచాయని రైతులు వాపోతున్నారు. కోత కోసిన వరి ధాన్యాన్ని రోడ్ల కి ఇరువైపులా ఆరబెట్టినప్పటికీ అకస్మాత్తుగా కురిసిన వర్షాలు కర్షకులను కంట నీరు పెట్టించాయి.అక్టోబర్ మాసంలో కోత కోసిన వరి ధాన్యాన్ని ఆరబెట్టుకుని ధాన్యపు కొనుగోలు కేంద్రాలకు సిద్ధమవుతున్న రైతాంగం పట్ల ప్రభుత్వానికి ఎంత మాత్రం పట్టింపు లేదని రైతుల ఆరోపిస్తున్నారు. ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించినట్లయితే వచ్చిన

...మిగతాది 2 లో



## ఫలించిన మాజీ మంత్రి.. ఎమ్మెల్యే కృషి

- ఫలించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కృషి
- సొంతూళ్ల కు చేరుకున్న 12 మంది జోర్డాన్ వలస కార్మికులు
- కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఎన్ని సార్లు తమ సమస్య చెప్పుకున్నా పట్టించుకోలేదు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దునిద్ర పోతే బీఆర్ఎస్ పార్టీ 12 మందినీ కాపాడి స్వదేశానికి తీసుకువచ్చింది

జయభేరి, హైదరాబాద్, అక్టోబర్ 25 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కృషి ఫలించింది. బతుకు దెరువు కోసం జోర్డాన్ వెళ్లి చిక్కుకున్న 12 మంది వలస కార్మికులు ఎట్టకేలకు సొంతూళ్లకు చేరుకున్నారు. జోర్డాన్లో వారు పనిచేసే కంపెనీకి పెనాల్టీతో పాటు, రవాణ ఖర్చును భరించి బాధితులను తెలంగాణాకు రప్పించ్చారు. శనివారం ఉదయం శంషాబాద్ ఎయిర్పోర్టులో దిగిన బాధితులు, నేరుగా హరీశ్ రావు ఇంటికి వెళ్లి కలిశారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఎన్ని సార్లు తమ సమస్య చెప్పుకున్నా పట్టించుకోలేదని బాధితుల ఆవేదన వ్యక్తం చేశారు. తమను తిరిగి భారత దేశానికి తీసుకొచ్చిన హరీశ్ రావుకు, బీఆర్ఎస్ పార్టీకి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపిన బాధితులు. ఈ సందర్భంగా హరీశ్ రావు.. వారి కుటుంబ పరిస్థితులు, జోర్డాన్‌లో ఎదుర్కొన్న ఇబ్బందులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని వారికి భరోసా ఇచ్చారు. రాష్ట్రంలోనే ఉండి ఉపాధి, ఉద్యోగ మార్గాలు ఆలోచించాలని సూచించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో జగిత్యాల, నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, సిద్దిపేట జిల్లాల్లోని తమ తమ సొంతూళ్లకు చేరుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్ ఆదేశాలతో జోర్డాన్ లో చిక్కుకున్న 12 మందిని స్వదేశానికి తిరిగి తీసుకువచ్చేందుకు కృషి చేశామన్నారు. బతుకు తెరువు కోసం, అప్పులు తీర్చడం కోసం జోర్డాన్, ఇజ్రాయిల్, గల్ఫ్ వంటి దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో చిక్కుకొని ఎంతో మంది బతుకులు ఆగం అవుతున్నాయి. 12 మంది వలస కార్మికుల సమస్య తెలియగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లాం. స్పందించి వారికి సాయం అందించాలని కోరాం. మరోవైపు జోర్డాన్ లోని ఇండియన్ ఎంబసీ ఆఫీస్ కు వెళ్లి కార్మికులు అనేక సార్లు మొరపెట్టుకున్నారు.

...మిగతాది 2 లో

## ఆత్మ శరీరంలో వుండి ఏమి చేస్తున్నట్టు?

...మిగతాది 2 లో

## ఆస్ట్రేలియాలో లోకేష్ బిజీబిజీ

- ఆరు రోజుల కిందట ఆస్ట్రేలియా పర్యటనకు లోకేష్
- విశాఖలో ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు




ఏపీకిపెట్టుబడులే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఆరు రోజుల కిందట ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లారు లోకేష్. వచ్చే నెలలో విశాఖలో పెట్టుబడుల సదస్సు జరగనుంది. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా ఆస్ట్రేలియా వెళ్లారు. గత ఆరు రోజులుగా దిగ్గజ సంస్థల ప్రతినిధులను కలిశారు.

జయభేరి, విజయవాడ, అక్టోబరు 25: ఆస్ట్రేలియాలో స్థిరపడ్డ ఆంధ్రుల సహకారంతో పెట్టుబడులపై గురి పెట్టారు. ఆస్ట్రేలియాలో ల్యాండ్ అయిన మరుక్షణం అదే పనిలో పడ్డారు లోకేష్. ఆరు రోజుల పర్యటన ముగించుకొని ఈ రాత్రికి ఏపీకి బయలుదేరనున్నారు. చివరి రోజు కావడంతో లోకేష్ బిజీ బిజీగా ఉన్నారు. బ్రిటీష్ మల్టీ నేషనల్ హెల్త్ కేర్, ఇన్సూరెన్స్ సంస్థ భూప ఆసియా పసిఫిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బీజల్ సెజ్ పాల్, దినేష్ కంతేటి తదితరులతో మెల్ బోర్న్ లో సమావేశం అయ్యారు. విశాఖలో ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతోపాటు దిగ్గజ ఐటీ సంస్థల పెట్టుబడుల గురించి ప్రస్తావించారు. అందుకే గ్రామీణ డిజిటల్ ఆరోగ్య సేవలో కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని కోరారు. దీనిపై బూపా సీఈవో బీజల్ సజ్ పాల్ సానుకూలంగా స్పందించారు. తమ సంస్థకు 190 దేశాల్లో 38 మిలియన్ల కస్టమర్లు ఉన్న విషయాన్ని గుర్తు చేశారు.

...మిగతాది 2 లో



## భారత్‌పై నోబెల్ గ్రహీత ప్రశంసలు

- ప్రధాని మోదీకి మరియా మచాడో ప్రత్యేక విజ్ఞప్తి!

2025 నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మరియు భారత ప్రజాస్వామ్యంపై ప్రశంసలు కురిపించారు. వెనిజులాలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం 20 సంవత్సరాలుగా కృషి చేస్తున్న కార్యకర్త మరియా కొరినా మచాడో. భారతదేశాన్ని గొప్ప ప్రజాస్వామ్యం, ప్రపంచానికి ఆదర్శంగా అభివర్ణించారు. ఒక టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, భారతదేశం వెనిజులాకు ఒక ముఖ్యమైన భాగస్వామిగా మారగలదని అన్నారు. వెనిజులాలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ తర్వాత రెండు దేశాలు అనేక రంగాలలో కలిసి పనిచేయగలవని మచాడో అశాభావం వ్యక్తం చేశారు. "భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో మాట్లాడి త్వరలో స్వేచ్ఛాయుత వెనిజులాకు ఆహ్వానించాలనుకుంటున్నాను" అని మచాడో అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య పాత్రను ఆమె ప్రశంసించారు. ప్రజాస్వామ్యాన్ని బలంగా ఉంచడం చాలా ముఖ్యం అని అన్నారు. మహాత్మా గాంధీ అహింసా

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## బస్సు ప్రమాదం మిస్టరీ వీడింది..

**బస్సు ఇంధన ట్యాంక్ రప్చర్:** బైక్ మూలంగా బస్సు డీజిల్ ట్యాంక్ కూడా ఒక్కసారిగా పగిలిపోయి ఆయిల్ బయటకు వచ్చింది. దీంతో బస్సు ముందు భాగం బ్లాస్ట్‌లా పేలింది.
**ఓవర్‌స్పీడ్ వల్ల తీవ్ర ఇంపాక్ట్:** బస్సు వేగం కూడా ప్రమాద తీవ్రతను పెంచింది. వేగంతో దూసుకుపోవడంతో ఫ్యూయల్ సిస్టమ్‌లోని సేఫ్టీ పరికరాలు దెబ్బతిన్నాయి. ఇది మంటలు చెలరేగడానికి కారణమైంది
**ఫైర్ సేఫ్టీ సిస్టమ్ లోపం:** బస్సును సీటర్ నుంచి స్లీపర్‌గా మార్చినప్పుడు ఫైర్ సప్రెషన్ సిస్టమ్‌లు సరిగా ఇన్‌స్టాల్ చేయలేదు, ఇది మంటలు వ్యాప్తికి మరో కారణం
**ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్ లాక్ అవడం:** వెనుక వైపు ఉన్న ఎమర్జెన్సీ డోర్ లాక్ అవడంతో ప్రయాణికులు త్వరగా బయటపడలేక పోయారు, ఈలోపు మంటలు బస్సును కమ్మేశాయి
**ప్రయాణికులు నిద్రలో ఉండటం:** ప్రయాణికులంతా నిద్రలో ఉండటం కూడా మృతుల సంఖ్యను పెంచింది. ఎస్కేప్ అయ్యే అవకాశం లేకుండా పోయింది.
**సెల్‌ఫోన్స్ క్యారీ చేయడం:** మంటలు ఇంతలా వ్యాప్తి కావడానికి మరో ప్రధానమైన రీజన్. బస్సు లగేజ్ గ్యారేజ్‌లో సెల్‌ఫోన్స్ ఉండడం. 400 సెల్‌ఫోన్స్ మంటలకు ఒకదాని తర్వాత ఒకటి పేలిపోవడంతో మంటల తీవ్రత ఇంకా పెరిగింది.
**పూర్ వెంటిలేషన్:** వెంటిలేషన్ సిస్టమ్ సరిగా లేకపోవటంతో విషవాయువులతో కూడిన పొగ బస్సును కమ్మేసింది. పొగ పీల్చడంతోనే చాలామంది చనిపోయారు. తర్వాత మంటలకు దహనం అయ్యారు
**మెటీరియల్స్ నాణ్యతా లోపం:** స్లీపర్ బస్సులో ఉపయోగించిన మెటీరియల్ అంతా నాసిరకమైంది. అగ్ని నిరోధకత లేని మెటీరియల్‌ను ఉపయోగించడంతో మంటలు వేగంగా వ్యాపించాయి
ఇటు బస్సు ప్రమాదంపై ఉలిందకొండ పీఎస్‌లో కేసు నమోదు చేశారు పోలీసులు. 125(a), 106(1)BNS సెక్షన్ల కింద కేసు ఫైల్ చేసి విచారిస్తున్నారు. అదుపులో ఉన్న బస్సు డ్రైవర్లనూ విచారిస్తున్నారు. ఇటు వి.కావేరీ ట్రావెల్స్ యాజమాన్యం, డ్రైవర్లపైనా బాధిత కుటుంబాలు కంప్లైంట్ చేశాయి. నెల్లూరు జిల్లాకు చెందిన నెలకుర్తి రమేష్ అనే వ్యక్తి... తన అన్న ఫ్యామిలీ చనిపోవడానికి కారణం డ్రైవర్ నిర్లక్ష్యమేనంటూ పోలీసులను ఆశ్రయించాడు. ప్రమాదానికి కారణమైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మొత్తంగా... చనిపోయిన శివ శంకర్ మిత్రుడు ఎర్రిస్వామి విచారణ ఓవైపు... అదుపులో ఉన్న డ్రైవర్ల ఎంక్వైరీ మరోవైపు. దీంతో బస్సు ప్రమాదం కేసులో ఇంకెలాంటి విషయాలు బయటకొస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

## రైతన్నలపై దెబ్బ మీద దెబ్బ

దిగుబడులకు అందే పైకం సరిపోతుందని ఆలోచనలో రైతులు ఉన్నారు. కానీ సర్కారు ఆలస్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు రెడీ అవుతున్న తరుణంలోనే అకాల వర్షాలు రైతులు ఆర్థికంగా ఇబ్బంది పెట్టి స్థితికి తీసుకొచ్చాయి. చాలా చోట్ల వరి పంటను కోయలేని పరిస్థితి ఏర్పడింది. ఇటు కోసిన వరి పంటను వానలు తడిసి ముద్ద చేయగా, కోయని పంటపై కురిసిన వర్షాలు తీవ్ర ప్రభావాన్ని చూపాయి. అధికారుల నిర్లక్ష్యమో, పాలకుల లక్ష్యము కాని రైతులు మాత్రం నిండా మునుగుతున్నారు.

## భారత్‌పై నోబెల్ గ్రహీత ప్రశంసలు

పోరాటం నుండి ప్రేరణ పొందడం గురించి మచాడో గొప్పగా చెప్పారు. “శాంతి బలహీనత కాదని మహాత్మ గాంధీ మొత్తం ప్రపంచానికి చూపించారు” అని ఆమె అన్నారు. 2024లో వెనిజులాలో జరిగిన అధ్యక్ష ఎన్నికలను ప్రస్తావిస్తూ, ప్రతిపక్షం అఖండ విజయం సాధించిందని, కానీ నికోలస్ మదురో ప్రభుత్వం ఆ ఎన్నికలను రద్దు చేసిందని ఆమె అన్నారు. మదురోకు శాంతియుతంగా అధికారాన్ని వదులుకోవాలని వారు ప్రతిపాదించారని, కానీ మదురో నిరాకరించి దేశంపై కఠినమైన అణిచివేతను ప్రారంభించారని ఆమె అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన కీలక మిత్రులలో ఒకరని మచాడో అన్నారు. అంతర్జాతీయ మద్దతుతో, మదురో తన సమయం ముగిసిందని అర్థం చేసుకుంటారని, అతను శాంతియుతంగా అధికారాన్ని వదులుకోవాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. వెనిజులాలో ప్రజాస్వామ్యం పునరుద్ధరించిన తర్వాత, భారత కంపెనీలు ఇంధనం, మౌలిక సదుపాయాలు, టెలికమ్యూనికేషన్లలో పెట్టుబడులు పెట్టవచ్చని మచాడో భారతదేశానికి చెప్పారు.

**భారతదేశం-వెనిజులా సంబంధాలు**

ప్రజాస్వామ్యం, మానవ హక్కులను సమర్థించే దేశాల జాబితాలో చేరాలని మచాడో భారతదేశాన్ని ఆహ్వానించారు. ప్రజాస్వామ్యం పునరుద్ధరించిన తర్వాత, భారతీయ కంపెనీలు ఇంధనం, మౌలిక సదుపాయాలు, టెలికమ్యూనికేషన్ రంగాలలో పెట్టుబడులు పెట్టవచ్చని ఆమె పేర్కొన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య బలం, అనుభవం వెనిజులా ప్రజాస్వామ్య పునర్నిర్మాణానికి మార్గనిర్దేశం చేయగలవని మచాడో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఎప్పుడూ తేలికగా తీసుకోకూడదని, భారతదేశం వంటి పెద్ద ప్రజాస్వామిక దేశంలో బాధ్యత చాలా పెద్దదని, ఎందుకంటే ప్రపంచం మొత్తం ఇటువంటి ఉదాహరణల నుండి నేర్చుకుంటుందని మచాడో చివరకు సందేశం ఇచ్చారు.

## ఫలించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే కృషి


రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసారు. అయినా స్పందన లేదు. అందుకే జోర్డాన్‌లో చిక్కుకున్న 12 మంది కోసం పెనాల్టీ కట్టి తిరిగి స్వదేశానికి తీసుకువచ్చామని చెప్పారు. ‘ఇప్పటికైనా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఎంతోమంది ఉపాధి నిమిత్తం వివిధ దేశాల్లో అనేక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. మన పిల్లల్ని మనం కాపాడుకోవడం ప్రభుత్వాల బాధ్యత. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దునిద్ర పోతే బీఆర్‌ఎస్ పార్టీ 12 మందినీ కాపాడి స్వదేశానికి తీసుకువచ్చింది. ఇవ్వాళ రేవంత్ రెడ్డి గల్ఫ్ సంక్షేమ బోర్డు పెడ్తా అని, వాళ్లకోసం ప్రత్యక పాలసీ తెస్తామని, నిధులు పెడతామని చెప్పారు. రెండేండ్లయినా రేవంత్ రెడ్డి నుంచి స్పందన లేదు. ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదు. మన రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్.. విదేశాల్లో ఇబ్బందులు పడుతున్నటువంటి తెలంగాణ బిడ్డలను తీసుకురావడానికి ప్రత్యేకమైన ఒక విభాగాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కానీ మీరు మరిచిపోతే ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్‌ఎస్ పార్టీ వీళ్లందరిని స్వదేశానికి తిరిగి తీసుకువచ్చింది. వలస కార్మికులకు బాసటగా నిలిచింది.’ అని తెలిపారు.కాగా, జోర్డాన్ వలస కార్మికుల సమస్య తన దృష్టికి రాగానే దాదాపు రెండు వారాల నుంచి వారిని స్వదేశానికి రప్పించేందుకు హరీశ్ రావు ఎంతో కృషి చేశారు. ఒకవైపు జోర్డాన్ వలస కార్మికుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ సహా మీడియా దృష్టికి తీసుకువెళ్లిన హరీశ్, మరోవైపు బీఆర్‌ఎస్ ఎంపీ సురేశ్ రెడ్డి ద్వారా భారత విదేశీ వ్యవహారాల శాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. ఇంకోవైపు సంబంధిత కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ క్రమంలో పెనాల్టీ చెల్లించి వారిని తెలంగాణకు తీసుకు వెళ్లేందుకు కంపెనీ ఒప్పుకున్నది. దీంతో వలస కార్మికుల ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా చెల్లించాల్సిన మొత్తంతో పాటు, స్వదేశానికి రావడానికి అయ్యే విమాన టికెట్లను సైతం స్వయంగా హరీశ్ రావు భరించారు. ఎట్టకేలకు హైదరాబాద్ చేరుకున్న వారిని ప్రత్యేక వాహనాల్లో సొంతుళ్లకు తరలించారు.

## ఆస్ట్రేలియాలో లోకేష్ బిజీబిజీ

ఆరోగ్య బీమా డిజిటల్ ఆరోగ్య సేవలతో పాటు యూకే, ఆస్ట్రేలియా, స్పెయిన్‌లలో వృద్ధుల సంరక్షణ కోసం కేర్ హోం లు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఏపీ ప్రతిపాదనలపై ఉన్నత స్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తప్పకుండా విశాఖ పెట్టుబడుల సదస్సుకు హాజరవుతామని తెలిపారు. మంత్రి నారా లోకేష్ ఆరు రోజులపాటు ఆస్ట్రేలియా పర్యటన విజయవంతం అయింది. ఈనెల 19న మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లారు. గత ఐదు రోజులుగా తన పర్యటనలో దేశంలోని పారిశ్రామికవేత్తలను కలుసుకున్నారు. భారీగా పెట్టుబడులు పెట్టాలని కోరారు. అక్కడ దిగ్గజ ఉన్నత విద్యాసంస్థలను సందర్శించారు. విద్యా బోధనతోపాటు మౌలిక వసతుల గురించి అధ్యయనం చేశారు. ఈరోజు సాయంత్రం ఆస్ట్రేలియాలో బయలుదేరి ఏపీ చేరుకోనున్నారు. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు గల్ఫ్ దేశాల్లో మూడు రోజులపాటు పర్యటించారు. ఆయన పర్యటన సైతం విజయవంతం అయింది.

# ఆత్మ శరీరంలో వుండి ఏమి చేస్తునట్టు?

**శరీరం పుడుతుంది. మనసు కలుగుతుంది. మరి ఆత్మ... ఉంటుంది?... శరీరంలోనే ఎక్కడ ఉంటుంది, ఏమిటి ఉంటుంది అనేది వేరే సంగతి. అయితే ఉండీ, అది అనిపించదు, కనిపించదు, అనేటువంటి పరిస్థితులున్నప్పుడు, అది ఏం చేస్తున్నట్టు? అదృశ్యరీతిలో ఆ ఆత్మ అనేటువంటిది, అంతరాత్మ రూపంగా వాస్తవాన్ని వినిపిస్తూనే ఉంటుంది. ధ్వని చేస్తూనే ఉంటుంది. నాదం చేస్తూనే ఉంటుంది. అయితే, దానిని గ్రహించే స్థితిలో ఇంద్రియ మనసు లేదు. అందుచేత అది మనకి వినిపించడం కాని, లేక ఇంకొక రకంగా అర్థం కావడంకాని, సాధ్యం కావడం లేదు. అందుకే మనసుతో సాధ్యం కానటువంటి విషయాన్ని, అంటే ఆ ఆత్మను గురించి తెలుసుకోవడానికి చేసే ప్రయత్నం 'ఆధ్యాత్మికం'.**



జయభేరి ఆధ్యాత్మిక శీర్షిక

మానవ శరీరానికి, మనసుకు సంబంధించి, త్రిదోషాలు త్రిగుణాలు కూడ భిన్నమైనవే? వాటి స్వరూప స్వభావ, క్రియా విధాన, ఫలితాలలో కూడ సమానతకు అవకాశం లేదు. కనుక, శరీర మానసిక, ఆరోగ్య అనారోగ్య సంబంధం, అలాగే, రోగం వైద్యం విషయంలోనూ, భిన్నత వుంటుంది. అందుకే, రోగం ఔషధం ఒకటే అయినా, వాటి క్రియా ఫలితం, భిన్నతే! అందుకే, రోగ నిర్ధారణ, వైద్యానికి ముఖ్యమైనది. అలాగే మనసు దాని గుణ విశ్లేషణం, వ్యక్తిత్వం, వ్యక్తిగత భిన్నతను అనుసరించే, వాటికి సంబందించిన మార్పుకు ప్రయత్నించాలి. అందుకే, అన్ని అందరికీ కాదు, కొన్ని కొందరికే, అనదంలోని వాస్తవం. శరీరం మనసు సంబంధంగా, యోగా, యోగాసన ప్రణాయామ మెడిటేషన్, వగైరా భౌతిక ఆధ్యాత్మిక, విభజనగ, అవగాహనా విధానంలోనే, సాధనకు ప్రయత్నించాలి
నమ్మకం, మనిషికి సహజమేకాని, నమ్మకమే మనిషిగా బ్రతకడం. వ్యక్తిత్వ శూన్యతే!.
బ్రెయిన్ కి కేంద్ర స్థానంలోని, హైడ్రో మాగ్నెటిక్, ఎలక్ట్రో మాగ్నెటిక్ ల సంయుక్త ఖండన బిందువే, జీవనాడికి ప్రారంభం. ఇది, వెన్ను నాడిమండల మధ్య మార్గంలో వ్యాపించి, ప్రయాణిస్తూ, దానిలోని, శక్తి (ఎనర్జీ) కుండలినీ కేంద్రాలను, సంధానం చేస్తూ, మూలాధారంతో యూ(U)టర్న్‌గా తిరోగమించి, అది, తన ప్రారంభ స్థానమును చేరడంతో కుండలనీ సర్క్యూట్, (వలయం) పూర్తవుతుంది. ఇది ఆత్మ యోగ కారకం.ఆదిత్యయోగీ.
జీవనాడి ప్రారంభ సూక్ష్మ బిందువు శక్తి జ్వలితం, ధ్యాన తీవ్రతతో ఆత్మశక్తి జ్వలితంతో, దాని దివ్యకాంతి విస్తరణతో, ఆరా ఏర్పడుతుంది. జీవనాడీ కేంద్ర సూక్ష్మత, ఆత్మ తత్వశక్తి! పదార్థగత శక్తి ఎనర్జీ ఇది, ఉనికికి అతీతమైనది, ఆత్మశక్తి స్పేస్ కు అతీతమై, సర్వవ్యాప్త తత్వాన్ని కలిగియున్నది. ఇదే విశ్వాత్మ శక్తి... పదార్థ సృష్టి, స్థితి (ఫినిట్) కాదు సుమా!
కనుక, గ్రహ, ఉపగ్రహ, నక్షత్ర ఆకార పరిమితికి సంబంధించిన, కాంతి ఎనర్జీ డైమెన్షన్ లను అధిగమించి, వ్యాప్తమవుతుంది.... ఇదే, దివ్యశక్తి (డివినిటీ/ఇన్ఫినిటీ) ఇదే,... ఇదే, పరమాత్మ తత్వ సుప్రీం; ఇన్ఫినిట్ Absolute.... భౌతిక (శక్తి +పదార్థం), ఆధ్యాత్మిక (ఆత్మ+శక్తి)కి, అతీతమైన, పరిపూర్ణతా పరమ సూక్ష్మతే... విశ్వమాత!
పదార్థ స్థాయిలో అంతర్గత ఆత్మశక్తి, విశ్వస్థాయిలో శక్తితత్వం, ఆత్మతత్వం, ఎలా ఉన్నాయో, పదార్థగత ఆకార శక్తి పరిమితి ఏంటో, నిరాకార దివ్యశక్తిదివ్యశక్తి వ్యాప్తత ఎలా ఉందో తెలియజేస్తూ, మానవాళిని జ్ఞానవంతులు చేస్తూ, మనిషినిమనిషిగా మార్చేలా ధ్యాన సాధన చెయ్యాలి..
రాలిన పువ్వు, కొమ్మను చేరదు!
మంచమెక్కిన మల్లెపూవు, రాత్రంతా నవ్వి నవ్వి, కవ్వించినా సూర్యోదయంలోపు, చెత్తకుప్పను చేరాలి గదా!
భౌతికానంద, భాగోతం యిలాటిదే!
సుగంధమైనా, దర్గంధమైనా
వాయవులో కలిసిన దరికిలా,
పునః వాటి మొదటి స్థానంలోకి చేరవుగదా!



✍ Dr. హరి హర నాద రాజు
శంబాలా 360 సోలుషన్స్
9177 445 591
www.shambala360solutions.com

శరీరాన్ని వీడి, పంచభూతాలలో కలిసిన ప్రాణశక్తి, పునః శవంలోకి ప్రవేశించ లేవు గదా?
శరీరం, శవం కాగలదుగాని, ....శవం, శరీరంగ... మారదు కదా!
పునర్జన్మ పునరుజ్జీవం.... ప్రకృతి / సృష్టి సూత్రానికి పూర్తి విరుద్ధం.
'నోవా', స్థితికి చేరిన నక్షత్రం, విచ్ఛిత్తినే చేరుతుంది గాని, పునః నక్షత్ర నిర్మాణం కాదుగదా!
జన్మ జీవితం (ఉనికి) దాని సమాప్తం ఇందుకు సంబంధించి, వాస్తవ అవగాహన అవసరం..
మత్తుకాదు, మనసుకు కావాలి ఉత్తేజం!
మత్త గజమైనా అదుపె మావటి వాని అంకుశానికి బుద్ధిజీవి, మనిషి తగునా 'గ్రుడ్డి' మనసు
దేవుడు తెలిసిన మనిషికి తెలియదా, తన మనసు?
తెలియక తానెవరో తెలియుటెట్లు, దేవుడెవరో?
తెలియక తన మనసే తెలియుటెలా, తానెవరో?

మనిషి మనసుకు కావలసినది మత్తు కాదు, ఉత్తేజం కావాలి. మదించిన గజము సైతం మావటివాని అంకుశానికి అదుపే కదా! జీవ పరిణామంలో మనిషే బుద్ధి జీవి, మరి గ్రుడ్డి మనసు తగినది కాదు కదా! దేవుడినే తెలిసిన మనిషికి తన మనసు తనకు తెలియదా? తానెవరో తనకు తెలియక, దేవుడెవరో తెలియుటెట్లు? తన మనసే తనకు తెలియకుండా తానెవరో తెలియడమెలా? అని ఆత్మపరిశీలన చేసుకొని, సత్యజ్ఞానాన్ని తెలుకోమంటున్న దివ్యజ్ఞాన ధ్యాన సాధన ద్వారా తెలుసుకోవాలి...
పరమాత్మ తత్వం ఆధ్యాత్మిక ప్రస్థానంతో.. మనిషికే సాధ్యం పరిపూర్ణ, సృష్టి జ్ఞానం. ఉన్నది ఉన్నట్లు అంగీకరించటం.. Accept as it is.. ఉన్నది ఉన్నట్లు అంగీకరిస్తే ఏమి జరుగుతుంది..? అనేది ఒక ప్రశ్నలా చూస్తే మనకు అర్థమైయ్యేది చాలా తక్కువ.. కానీ ఇప్పటి వరకు జరిగిన జీవితంలోకి తొంగి చూస్తే చాలా సమస్యలు మన ప్రతిస్పందన వల్ల అని అర్థమౌవుతాయి.. మనం ఎలా తీసుకున్నాం అనేది ముఖ్యం... సానుకూలంగా తీసుకుంటే సమస్య ఒక అవకాశం...
ప్రతికూలంగా తీసుకుంటే.. అది మనకు ఒక కట్టుకొయ్య.. ఉన్నది ఉన్నట్లుగా చూస్తే సమస్య మనం స్వీకరించందే మనలోకి రాదు... ఇదే అసలు విషయం..
శంభాల 360 చెప్పిన మన ఇంటి పరిస్థితులు చెప్పిన.. మనం చేసే పని చెప్పిన... ఉన్నది ఉన్నట్లు చూస్తే అంగీకరించటం తేలిక ఎందుకంటే అక్కడ మనలోని సాక్షి మేల్కొనే ఉంటాడు..
అప్పుడు సమస్య ఎప్పుడూ చిన్నగానే కనపడుతుంది.. శంభాల 360 అంగీకారాభావం మనలో ఉంటే మన ప్రపంచంలో 95% సమస్యలు మనకు అవకాశాలే.. అంగీకరిస్తే అన్నీ మనలోకి వస్థాయి... సాక్షిగా చూసి తీసుకుంటే ఎదుగుదలకు ఉపయోగపడతాయి.. ఏదైనా మనదే చివరి నిర్ణయం..
అంగీకారం వల్ల జరిగేది ఏమిటంటే...
సమస్యలు అవకాశాలుగా మారతాయి..
ఆనందం అనునిత్యం మనతో ఉంటుంది... దానితో చిరునవ్వుకు చిరునామా గా మన మోము కనబడుతుంది..
అంగీకరిస్తే మనలోని అసలు శక్తి సమయానుకూలంగా బయటకు వస్తుంది...
అంగీకరిస్తే అన్ని పరిస్థితులు మన ఆధీనంలో ఉంటాయి..
అంగీకరిస్తే ఉన్న విషయం స్పష్టంగా అర్థమౌతూ దేనికి ఎంత ప్రాధాన్యత ఇవ్వాలో మనకు స్పష్టత ఉంటుంది. శంభాల 360 ఉన్నది ఉన్నట్లుగా చూస్తే మనం ప్రస్తుత క్షణంలో ఉంటాము... ఎప్పుడైతే వర్తమానంలో ఉన్నామో అదే అసలు సృష్టి చేసే సమయం అనేది అర్థమవుతుంది... ఇదంతా చెప్పటానికి కారణం శంబాల శక్తి మార్గాలు అన్నీ దీనిమీదే ఆధారపడి ఉన్నాయి అనటంలో అతిశయోక్తి లేదు...
ఒకసారి అంగీకార మార్గంలోకి వస్తే మాయను మాయ చెయ్యొచ్చు అనేది చాలా స్పష్టం... ఇంతకన్న ఎక్కువ చెప్పేదానికన్న ఆచరించి అనుభవాలు పోగేసుకోవడం తేలిక... అంగీకార భావం మనలో ఉంటే అర్షద్వర్గాలు మనకు శక్తులుగా మారటం మనకు ఎరుకలోకి వస్తుంది.. ఇదే అన్నింటికీ మూలం...
ఇందులో మనం మాస్టర్ అయితే ప్రపంచం మొత్తం ఒకపక్క ఉన్న మనలోని చిరునవ్వు చెరగదు..

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి



■ బిఆర్‌ఎస్ పై 15 బీసీ సంఘాల ఫైర్

✍ జయభేరి, హైదరాబాద్, అక్టోబర్ 25 :

ఇంకోసారి బీసీలను రౌడీలు అంటే అగ్రకుల నాయకులకు బుద్ధి చెబుతాం అని బిఆర్‌ఎస్ పై 15 బీసీ సంఘాలు హెచ్చరించాయి తెలంగాణ రాష్ట్రంలో బీసీలను అవమానించడం టిఆర్‌ఎస్ పార్టీ అలవాటుగా చేసుకుందని ఇందుకు నాటి ప్రొఫెసర్ జయశంకర్ నుండి మొదలుకుంటే నేటి నవీన్ యాదవ్ వరకు టిఆర్‌ఎస్ పార్టీ అహంకారం ఆధిపత్యంతో అవమానిస్తున్నది బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ టీఆర్‌ఎస్ పార్టీపై ఫైర్ అయ్యారు. నేడు హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో 15 బీసీ సంఘాల నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉన్నత విద్యావంతుడు బిసి సామాజిక వర్గానికి చెందిన నవీన్ యాదవ్ ను బిఆర్‌ఎస్ పార్టీ అధినేత కేసిఆర్,ఆ పార్టీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ ఒక రౌడీకి టికెట్ కేటాయించిందని వారు అనడాన్ని బీసీ సంఘాలుగా తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు.
రాజకీయ నిరుద్యోగి ఉన్న కేసీఆర్ కు తెలంగాణ భావజాల ఉద్యమాన్ని అందించిన ప్రొఫెసర్ జయశంకర్ తన సొంత ఇంటి నే టిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయానికి కేటాయించిన కొండ లక్ష్మణ్ బాపూజీ, కెసిఆర్ కు రాజకీయంగా అండదండలు అందించిన టైగర్ నరేంద్ర, దేశిని చిన్న మల్లయ్య నుండి ఈటల రాజేందర్ వరకు వారిని ఉపయోగించుకుని తర్వాత అవమానకరమైన రీతిలో వ్యవహరించిన పార్టీ టిఆర్‌ఎస్ అని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. భూ కబ్జాలకు పాల్పడి సెటిల్మెంట్లకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచి అనేకమంది బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ల పై అక్రమ కేసులు బనాయించి అందరి జీవితాలతో ఆటలాడుకునీ ఇద్దరు భార్యలతో రోడ్డెక్కి, టిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలోని తన్నుకొని దౌర్జన్యానికి పాల్పడిన మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ వాళ్ల దృష్టిలో మంచోడు, పేద ప్రజలకు అండగా నిలబడి అందరి కష్టసుఖాల్లో ఒకరిగా జీవించి తమ వృత్తిని నమ్ముకుని నిజాయితీగా జీవించిన బీసీ బిడ్డలైన చిన్న శ్రీశైలం యాదవ్, ఆయన కుమారుడు నవీన్ యాదవులను మాత్రం టిఆర్‌ఎస్ నేత కేసిఆర్ రౌడీ షీట్ లుగా పేర్కొనడం తెలంగాణ రాష్ట్రంలోని రెండున్నర కోట్ల మంది బీసీలను అవమానించడమేనని, బీసీల ఆత్మ గౌరవాన్ని కించపరుస్తూ దొరతనంతో కెసిఆర్ వ్యవహరిస్తున్నారని శ్రీనివాస్ గౌడ్, మండిపడ్డారు.
బీసీలపై కేసీఆర్ కు చిత్త శుద్ధి ఉంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీసీలకు ఎందుకు టికెట్ ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు తమకున్న బీసీ వ్యతిరేక భావనతో అనేక కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతూ బీసీలను బట్ట కాల్చి మీద వేసే కార్యక్రమం చేస్తూ బీసీలను రాజకీయంగా ఎదగనీయకుండా బీసీలు అసెంబ్లీలో అడుగుపెట్టకుండా కుట్ర చేస్తున్నారని బీసీలంతా ఏకమై వారి కుట్రలను ఎండగట్టి ఓటు అనే ఆయుధం ద్వారా టిఆర్‌ఎస్ పార్టీకి జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో బుద్ధి చెప్పాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు దొంగే,దొంగ, దొంగ.. అని అరిచినట్టు అగ్రకులాలలో ఉన్న అసలైన రౌడీలు గుండాలు భూకబ్జాదారులు నేరస్తులు గురివింద గింజలగా బీసీలను రౌడీషీటర్లుగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు, బీసీలపై టిఆర్‌ఎస్ పార్టీ అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోకపోతే బీసీలే ఏకమై బిఆర్‌ఎస్ కు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో గోరి కట్టనున్నారని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ ఏ కులాల అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం బాగయ్య, బీసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు కేపీ మురళీకృష్ణ, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్, గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధీటి మల్లయ్య, విశ్వబ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు కవుల జగన్నాథం, గంగిరెడ్డుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ, సమత యాదవ్, లచ్చయ్య గౌడ్, గూడూరు భాస్కర్ మేరు, నరసింహ చారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# అమ్మకు భరోసా కార్యక్రమం

**జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 25:**



ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు ఆదేశించారు. శనివారం యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని గుండ్లపల్లిలో అమ్మకు భరోసా కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీ పూజిత దంపంతులను కలిసి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సమయానికి భోజనం, మందులు వేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

గర్భాధారణ సమయంలో శ్రద్ధ తీసుకోవాలని, సమయానికి ఆహారం తీసుకుంటే పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా పుడతాడని అన్నారు. కుటుంబానికి అవసరమైన పోషకారాహాన్ని అందించేందుకు న్యూట్రీషన్ కిట్టును అందజేసి, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవం చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన ప్రసవం జరుగుతుందని వివరించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సమయంలో తల్లి, బిడ్డకు అవసరమైన మందులు,



టీకాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, కాన్పు తర్వాత 102 వాహనం ద్వారా తల్లి, బిడ్డను ఇంటి వద్ద దింపే సదుపాయం కూడా ఉందని వివరించారు. మెంతికూర,తోటకూర, పుంటికూర వంటి ఆకుకూరలు,పప్పుతో కలిసి వారానికి కనీసం రెండు సార్లు తినాలని, హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్నప్పుడు డాక్టర్ సూచన మేరకు ఐరన్ ట్యాబ్లెట్స్,ఇంజెక్షన్స్ రూపంలో తీసుకోవాలని సూచించారు. కాన్పు జరిగిన తర్వాత ఒక గంటలోపు ముర్రు పాలను తప్పకుండా ఇవ్వాలని అవగాహన కల్పించారు. ప్రతి నెలలో ఒక రోజు అమ్మకు భరోసా కార్యక్రమాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తూ ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తరచూ గర్భిణీల ఇళ్లను సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని పలు సలహాలు,సూచనలు చేయాలన్నారు. ఆయన వెంట యాదాద్రి భువనగిరి జిల్లా డీఎంహెచ్ వో డాక్టర్. మనోహర్, యాదగిరిగుట్ట మండల వైద్యాధికారి డాక్టర్. పావణి, సిహెచ్ వో వెంకటేష్, ఎంఎల్ హెచ్ పీ అశ్విని, ఎంపీహెచ్ఏ శ్రీవాణి, అంగన్ వాడీ టీచర్ ఆరె రమణ, ఆశా వర్కర్ ముఖ్యర్ల వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ర్యాంక్ సాధించిన పేద విద్యార్థిని తేజశ్విని

**జయభేరి, తార్నాక :**

వరంగల్ జిల్లా రాంపూర్ గ్రామానికి చెందిన కందుకూరి సురేష్ కూలిగా పనిచేస్తూ తన పెద్ద కూతురు కందుకూరి తేజశ్విన్ని గురుకుల పాఠశాలలో చదివించి NEET 2025లో ఉత్తమ ర్యాంక్ సాధించి వరంగల్ లోని ప్రతిష్టత్మకమైన KMC లో MBBS సీటు సాధించిన పేద విద్యార్థిని తేజశ్విని శనివారం తార్నాక లోని పార్టీ కార్యక్రమంలో ఘనంగా సన్మానించడమే కాకుండా చదువు కోసం ఆర్థిక సహాయం అందిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను 1988 లో మెడికల్ సీటు సాధించినప్పటికి పేదరికం కారణంగా ఫీజు కట్టలేక చదవలేక పోయానని అలాంటి పరిస్థితి తేజశ్వినికి రాకుండా దాతల సహకారం తన సహాయం అందించానని తన చదువు కోసం ఇంకా సహాయం అందిస్తానని భవిష్యత్ లో పార్టీ పేద విద్యార్థుల చదువు కోసం కోటి రూపాయల విద్యానిధి ఏర్పాటు చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మాయి తండ్రి సురేష్ పాల్గొన్నారు.

## ఆడెపు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్



**జయభేరి, పిఏ పల్లి :**

పీ ఏ పల్లి మండలంలోని దుగ్యాల గ్రామానికి చెందిన Q న్యూస్ రిపోర్టర్ ఆడేపు సతీష్ తండ్రి ఆడెపు వెంకటయ్య రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆడేపు వెంకటయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా , సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిత్య భజనం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిత్య భజనలు ప్రోగ్రాం లో భాగంగా తేలు కుంట రవి ఆధ్వర్యంలో నిత్య భజనలు ప్రోగ్రాం నిర్వహించినారు. తేలుకుంట్ల రవి మాట్లాడుతూ.. నిత్య భజనలు చేయడం వల్ల ఆధ్యాత్మిక శక్తి పెరుగుతుంది, భజన చప్పట్ల వల్ల మంచి ఆరోగ్యం అభివృద్ధి చెందు తుంది అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో తేలుకుంట్ల రవి ఆలయం కోశాధికారి కొత్త సుబ్బారావు, గందె శ్రీనివాస్, రాచమల్ల జయప్రకాష్, సముద్రాల చంద్రశేఖర్, ఇడుకుల్ల పుల్లయ్య, ఆర్యవైశ్య సంఘం మహిళ సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

## వాలిన చేను కూలిన రైతు చేతికొచ్చిన పంట నీళ్లపాలు



**జయభేరి, గార్ల, అక్టోబర్ 25:**

అకాల వర్షం రైతుల ఆశలను ఆవిరి చేసింది.ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంట ప్రకృతి వైపరీత్యం కారణంగా నీటిపాలు కాగా రైతులకు కోలుకోలేని విధంగా నష్టాన్ని కలిగించింది. మహబూబాబాద్ జిల్లా,గార్ల బయ్యారం మండలాలలో వందలాది ఎకరాలలో పంట నష్టపోయిన రైతులు.అకాల వర్షంతో వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న పంటలు నేలకొరిగాయి.పంట చేతికొచ్చే దశలో వరి పైరు నేల వాలింది.వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట పండిస్తే పంట చేతికి వచ్చే వేళ నష్టపోవాల్సి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రకృతి కూడా రైతన్న పై పగబట్టినట్టు చేతికి అందిన మొక్కజొన్న పంట వర్షానికి తడిసిపోవడంతో అన్నదాతలు కన్నీటి పర్యంతమవుతున్నారు. పంట నష్టాలపై ప్రభుత్వం సత్వరమే స్పందించి రైతులను ఆదుకోవాలని రైతులు, ప్రజాసంఘాలు,రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.





## ఫైరింగ్ కేసు లో ముగ్గురు అరెస్ట్

- మరొకరు పరారీ
- 24 గంటల లోపాలనే కేసు ను ఛేదించిన రాచకొండ పోలీసులు

**జయభేరి, రాచకొండ:**

నగర శివారు పోచారం ఐటీ కారిడార్లో బుధవారం రాత్రి జరిగిన కాల్పుల ఘటనలో రాచకొండ పోలీసులు తెల్లవారుజామున ముగ్గురిని అరెస్ట్ చేసారు. నిందితులు ఇబ్రహీం ఖురేషి (24), మహమ్మద్ మోసిన్ (34), కురువ శ్రీనివాస్ (29), ను అరెస్ట్ చేసారు. మరో నిందితుడు హనీఫ్ ఖురేషి (34) పరారీలో వున్నాడు.

నిందితుల నుండి కంట్రీ మెడ్ పిస్టల్, ఒక స్విఫ్ట్ కారు, మూడు మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. ఛతిష్ ఘడ్ లో ఉన్న తన మిత్రుడు వద్ద నుండి మహమ్మద్ ఇబ్రహీం ఖురేషి తుపాకి తెచ్చుకున్నాడు. బుధవారం సోనుసింగ్ అనే వ్యక్తిపై ఇబ్రహీం, అతని స్నేహితులు పాత కక్షలతో కాల్పులు జరిపారు. కీసర మండలం రాంపల్లికి చెందిన సోనుసింగ్ అలియాస్ ప్రశాంత్ గోసంరక్షణ కార్యకర్త. పశువుల అక్రమ రవాణాను గుర్తించి హిందూ సంఘాలకు సమాచారం చేరవేస్తుంటాడుని రాచకొండ సీపీ సుధీర్ బాబు అన్నారు.

గోవులను ఈక్రమంలో బుధవారం కారులో వెళ్తున్న సోనుసింగ్ను యమ్నంపల్లి వద్ద రౌడీషీటర్ ఇబ్రహీం అడ్డుకున్నాడు. గోవులను తరలిస్తున్న విషయం గోరక్షాదళ్కు అందిస్తున్నావంటూ సోనుసింగ్తో గొడవకు దిగాడు. నిందితుల సమక్షంలో ఇబ్రహీం ఖురేషి నీ సోనూ సింగ్ ఐదు లక్షల డిమాండ్ చేసాడు. లావాదేవీ లు విఫలం కావడం తో వివాదం ముదిరింది. ఇద్దరి మధ్యా వాగ్వాదం పెరిగి.. ఒకరినొకరు నెట్టుకుంటూ పక్కనే ఉన్న ఖాళీ స్థలంలోకి వెళ్లారు. సోనుసింగ్పై రెండు రౌండ్లు కాల్పులు జరిపి పారిపోయాడు. పరారీలో ఉన్న నిందితున్ని పట్టుకొని విచారిస్తే మరిన్ని వివరాలు తెలుస్తాయి అని రాచకొండ సిపి తెలిపారు. బాధితుడికి యశోద ఆసుపత్రి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. వైద్యులు శస్త్రచికిత్స చేసి అతడి కాలేయం నుంచి తూటాను తొలగించారని అయన అన్నారు. రాచకొండ పరిధిలో ఇప్పటివరకు 510 గోవులను సేవ్ చేయడం జరిగింది. 288 కేసులు నమోదు చేయడం జరిగిందని అయన అన్నారు.

## హైదరాబాద్లో కాల్పుల కలకలం

- సెల్ ఫోన్ దొంగ పై డీసీపీ కాల్పులు



**జయభేరి, హైదరాబాద్:**

నగరంలో శనివారం సాయంత్రం కాల్పులు కలకలం రేపాయి. ఛాదర్ ఘట్ పోలీసు పరిధిలోని విక్టోరియా ప్లే గ్రౌండ్ లో ఘటన జరిగింది. సెల్ ఫోన్ స్నాచింగ్ చేస్తున్న దొంగను పట్టుకునేందుకు సౌత్ ఈస్ట్ డీసీపీ చైతన్య ప్రయత్నించారు. ఆ సమయంలో డీపీసీ గన్ మెన్ పై స్నాచర్ కత్తితో దాడికి దిగాడు. తొపులాటలో డీసీపీ గన్ మెన్ కిందపడిపోయాడు. వెంటనే డీసీపీ గన్ మెన్ గన్ తీసుకుని స్నాచర్ పై కాల్పులు జరిపారు.

# ఉన్నత పాఠశాలలో కిచెన్ షెడ్డు పనులు నత్తనడక

**జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 25:**

యాదగిరిగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిచెన్ షెడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయని పంచాయతీ రాజ్ ఏఈపై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు ఫైరయ్యారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు షెడ్డు నిర్మాణం ఆలస్యంపై మండిపడ్డారు. వారం రోజుల్లోగా పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పనులలో జాప్యం వహిస్తూ చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. అనంతరం పాఠశాలలో



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ విద్యార్థులుకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. స్కూల్ ఆవరణలో పిచ్చి మొక్కలు ఉన్నాయని, మొత్తం వెంటనే శుభ్రం చేయాలని యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. స్కూల్ గేటు కింద ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేయాలని ఏఈని ఆదేశించారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత 100 శాతం రావాలని, ఇప్పటి నుండే చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని దత్తత తీసుకొని పదో తరగతి పరీక్షల్లో పాస్ అయ్యే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంఈవో యామిని,ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



# జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

- జాతీయ స్థాయి కబడ్డీ పోటిలకు ఎంపిక అవడం దేవరకొండకు గర్వ కారణం RK సేవా ఫౌండేషన్

**జయభేరి, దేవరకొండ :**



ఇటీవల జరిగిన SGF అండర్ 14 బాలికల విభాగంలో దేవరకొండ నుండి కబడ్డీ మాస్టర్ చరణ్ ఆధ్వర్యంలో పఠాన్ చెరువు లో జరిగిన కబడ్డీ పోటీలకు వెళ్లిన ప్లేయర్స్ లో జాతీయ స్థాయి లో రాష్టం నుండి ఇద్దరు ఎంపిక అవడం అందులో మన దేవరకొండ నుండి V. ఉదీపాన ఎంపిక అవ్వడం మనకు ఎంతో గర్వ కారణం అని Rk సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ కొనియాడారు. ఈ సందర్భంగా త్వరలో గుజరాత్ లో జరిగే పోటీలకు మా వంతు సహాయం చేస్తారని చెప్పారు. కోచ్ చరణ్ వారి పట్ల శ్రద్ధ,వారిలో నైపుణ్యం పెంపోంధించి జాతీయ స్థాయి లో ఎంపిక అయ్యేలా ప్రోత్సహించిన తీరు అభినందనియం అని సీనియర్ జర్నలిస్ట్ మునిని అంజి తెలిపారు. అనంతరం వారిని ఫౌండేషన్ సభ్యులు సన్మానం చేసి జ్ఞాపికను ప్రదానం చేసారు. కోచ్ చరణ్ మాట్లాడుతూ వారికీ సహకరించినందుకు ధన్యవాదములు తెలుపుతూ జాతీయ స్థాయి లో ఎంపికైన ఉదీపాన కు చేయూత, సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ ఉప అధ్యక్షులు కరాటే మాస్టర్ శ్రీను, ఎండీ అన్వార్, జనరల్ సెక్రటరీ పొట్ట విజయ్ కుమార్, డాన్స్ మాస్టర్ జగన్,శరత్, గుండాల వెంకట్ యాదవ్,కొండ ప్రేమ్ కుమార్, టీ. ప్రతాప్,ఆకాష్,జగన్, కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు

**జయభేరి, హైదరాబాద్, అక్టోబర్ 25:**



తెలంగాణలో ఇంటర్ పరీక్షల తేదీలు ఖరారు చేశారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు. ఇంటర్మీడియట్ సిలబస్ లోనూ మార్పులు చేశామన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో కూడా ల్యాబ్స్, ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఉంటాయని తెలియజేశారు. ఇంటర్నల్స్ కు 20 మార్కులు, ఎక్సటర్నల్ పరీక్షలుకు 80 మార్కులు అని వివరించారు. 12 ఏళ్ల తర్వాత ఇంటర్ బోర్డులో సైన్స్ సిలబస్ లోమ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సిలబస్ లో మార్పులు చేశామని ప్రకటించారు. హ్యూమానిటీస్ సబ్జెక్టుల్లో యాక్టివిటీ బేస్డ్ సిలబస్, అకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్ లతో ఎసిఇ కోర్సు ఇంటర్ బోర్డు తీసుకొచ్చిందన్నారు.



# మల్లాపూర్ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

■ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

జయభేరి, ఉప్పల్ :

హైదరాబాద్ మెట్రో వాటర్, సెవెరేజ్ బోర్డ్ నిధులతో మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ అన్నపూర్ణ కాలనీలో 8 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజి పనులకు, 4.10 లక్షల రూపాయలుతో తాగునీటి పైపు లైను పనులకు, 20.50 లక్షల రూపాయలతో న్యూ భవాని నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి, స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, స్థానిక కాలనీ వాసులు, దుల్మిట్ట దయాకర్ రెడ్డి, బాను చందర్ రెడ్డి, కటర్ల శేఖర్, ధర్మారెడ్డి, మెయిన్ పాషా, శ్రీనివాస్ రావు, రాఘవ చారి, ఇస్మాయిల్, ప్రదీప్, ముబీన్ తదితరులతో పాటు స్థానిక నాయకులు బోదాసు లక్ష్మీనారాయణ, తండా వాసుగౌడ్, కుంటి కృష్ణ, తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, అల్లాడి కృష్ణ యాదవ్, ఉస్మాన్, శ్రీశైలం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోరం ఆకస్మిక పర్యటన



జయభేరి, బయ్యారం, అక్టోబర్ 25:

మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలంలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య శనివారం ఆకస్మికంగా పర్యటించి నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.గురిమెళ్ళ గ్రామంలో గత నెల రోజుల క్రితం ఆటో బోల్తా పడి గాయాల పాలై చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న బాధితులను,గౌరారం గ్రామానికి చెందిన సింగన బోయిన రాంబాబును పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. బయ్యారం రైతు వేదికలో జరిగిన పోషణ మాస ఉత్సవాలలో పాల్గొని గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించి, చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు, రాసమల్ల నాగేశ్వరరావు, వేల్పుల శ్రీనివాస్, వెంకటపతి, శ్రీకాంత్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరంలో పాల్గొన్న తుర్కపల్లి యువకులు




జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 25:

పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో తుర్కపల్లి యువకులు పాల్గొన్నారు. తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన డొంకెన రాజు గౌడ్ ఇప్పటివరకు పది సార్లు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ యువకులను పోలీసు అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట సీఐ మాదాసు శంకర్ గౌడ్, ఎస్ఐ తగ్గియోద్దీన్, గ్రామ యువకులు మేకల పాండు యాదవ్, డొంకెన వంశీ గౌడ్, తలారి రాజు, సాయిరాం, కందుకూరి వేణు, ఆకుల దుర్గాప్రసాద్, బోయిని కిరణ్, పిట్టల శ్రీకాంత్, మల్లేష, నరేష్, రాజు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం

■ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్



జయభేరి, పరకాల, అక్టోబర్ 25:

శనివారం ఎస్ఎఫ్ఐ పరకాల కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా లిటిల్ ఫ్లవర్ స్కూల్, శారద హై స్కూల్ లలో సభ్యత్వ నమోదలో ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలని అదేవిధంగా పరకాల పట్టణంలో ఉన్న హాస్టల్ కు సొంత భవనాలు నిర్మించాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రేమ్, పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, పట్టణ కార్యదర్శి సాయితేజ విద్యార్థులు పాల్గొన్నారు.

# గులాబీ జెండా ఎగరడం ఖాయం

■ ఇప్పటికే రెండుసార్లు జీహెచ్ఎంసీ పైన గులాబీ జెండా ఎగిరింది
■ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై హైదరాబాద్ బీఆర్ఎస్ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
■ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో సమావేశం
■ ప్రజలకు గత ప్రభుత్వంలో హైదరాబాద్ నగరానికి మనం చేసిన సేవలను అభివృద్ధిని గుర్తు చేయాలి




జయభేరి, జూబ్లీహిల్స్ :

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ భవన్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నాయకులందరూ కలిసికట్టుగా పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగరంలో భారత రాష్ట్ర సమితికి (బీఆర్ఎస్) ఉన్న అపూర్వమైన బలాన్ని ఈ ఉప ఎన్నికలో చాటాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. "హైదరాబాద్ నగర ప్రజలు మన పార్టీ పట్ల అద్భుతమైన నమ్మకాన్ని చూపించి వందకు వందశాతం సీట్లను గత ఎన్నికల్లో మన పార్టీకే కట్టబెట్టారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి" అని ఆయన అన్నారు.



నగర నాయకులకు, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లకు హైదరాబాద్ సమస్యలపై అవగాహన ఉందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ నగరం కోసం గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషి, చేపట్టిన అన్ని కార్యక్రమాలను ప్రజలకు మరోసారి గుర్తు చేయాలని సూచించారు. "మన ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ నగరంలోని ప్రతి గల్లీలో రహదారుల నిర్వహణ నుంచి మొదలుకొని ఎస్ఆర్డీపీ ద్వారా చేపట్టిన అద్భుతమైన ఫ్లై ఓవర్లు, 20వేల లీటర్ల ఉచిత తాగునీటి పథకం, ఆటంకాలు లేకుండా నీటి సరఫరా, అద్భుతమైన పారిశుద్ధ్య నిర్వహణ, ప్రతి ఒక్కరికి అందిన అభివృద్ధి సంక్షేమ ఫలాల వరకు అన్నింటిని ప్రజలకు వివరించాలి" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

మరోవైపు, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు గుర్తు చేయాలని కేటీఆర్ సూచించారు. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు దిగజారుతున్న కనీస ప్రజల అవసరాలైన పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మురికినీటి కాలువల నిర్వహణ వంటి వాటి సమస్యలను ప్రజలకు వివరించాలని కేటీఆర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ నగర అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టి కేవలం రాజకీయాలకే పాల్పడుతుందని ఆయన విమర్శించారు. హైదరాబాద్లో కాంగ్రెస్ మోసాలను, 22 నెలల పాలనలో జరిగిన 'హైడ్రా విధ్వంసం'ను ఎక్కడికక్కడ వివరించాలని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చి మోసం చేసిన తీరును పార్టీ శ్రేణులు వివరించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పార్టీ గెలిస్తే, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఏకపక్షంగా గెలుస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. "ఇప్పటికే రెండుసార్లు జీహెచ్ఎంసీ పైన గులాబీ జెండా ఎగిరింది. మూడోసారి కూడా గులాబీ జెండా ఎగరడం ఖాయం" అని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మాత్రమే కాదని, హైదరాబాద్ నగరంలో రానున్న రోజుల్లో పార్టీ మారిన ఖైరతాబాద్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేల పైన అనర్హత వేటు కచ్చితంగా పడుతుందని, ఆ రెండు నియోజకవర్గాల్లో కూడా ఉప ఎన్నికలు తప్పవని కేటీఆర్ అన్నారు. వీటితోపాటు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక విజయం ఖాయమని, అయితే మెజార్టీ కోసం మనం మరింత కష్టపడాలని కేటీఆర్ నాయకత్వానికి సూచించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్కు ఓటు వేసేలా ప్రజలకు మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని కోరారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట

జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 25:



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని హరితవనం వద్ద గల ట్రాన్స్ఫారం చుట్టూ చెట్లను, గ్రామ బస్టాండ్ పక్కన గల ట్రాన్స్ఫారం చుట్టూ చెట్లను తొలగించి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామ కాలనీలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య ఉందని గ్రామస్తులు డి ఈ సంగెం వెంకటేశ్వర్ల దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి త్వరలో 25 కెవి ట్రాన్స్ఫర్ ని మంజూరు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. కన్జ్యూర్ల సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందించాలని అన్నారు. గ్రామంలో బావుల వద్ద ఉన్న లూజు లైన్లను గుర్తించి వెంటనే సరి చేయాలని అన్నారు. గ్రామంలో ఎక్కడైనా విద్యుత్తు సంబంధించిన సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రజల సహకారంతో సామరస్యకంగా పనిచేసే గ్రామానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ బత్తిని బిక్షపతి గౌడ్, లైన్ ఇన్స్పెక్టర్లు మదర్, పట్టాభిరామ్, లైన్మెన్ నర్సింలు, అసిస్టెంట్ లైన్మెన్లు కొండ ఆంజనేయులు, జంగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఏపీలో రవాణా శాఖ ప్రత్యేక డ్రైవ్

■ ట్రావెల్స్ బస్సులపై 289 కేసులు

జయభేరి, అమరావతి:


కర్నూలులో బస్సు ప్రమాదం దృష్ట్యా ఏపీలో రవాణా శాఖ ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. రవాణా శాఖ కమిషనర్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ప్రైవేటు వాహనాలపై విస్తృత తనిఖీలు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన ట్రావెల్ బస్సులపై 289 కేసులు నమోదు చేశారు. 18 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను సీజ్ చేసి రూ.7.08 లక్షల జరిమానాలు విధించారు. అత్యధికంగా ఏలూరులో 55 కేసులు నమోదు చేశారు. 3 ట్రావెల్స్ బస్సులు సీజ్ చేశారు. తూర్పుగోదావరి జిల్లాలో 17 కేసులు నమోదు చేసి.. 4 బస్సులు సీజ్ చేశారు. కోనసీమ జిల్లాలో 27, చిత్తూరు జిల్లాలో 22, కర్నూలు జిల్లాలో 12, విశాఖలో 7, నంద్యాలలో 4 కేసులు నమోదు చేశారు. సరైన ధ్రువపత్రాలు లేవని 8 బస్సులు, అత్యవసర ద్వారం లేదని 13 బస్సులపై కేసులు ఫైల్ చేశారు. అగ్నిమాపక పరికరాలు లేవని 103 బస్సులపై, ప్యాసింజర్ లిస్టు లేని కారణంగా 34 బస్సులపై, ఇతర ఉల్లంఘనలపై 127 కేసులు నమోదు చేశారు. ప్రత్యేక డ్రైవ్ రోజూ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# స్టార్టప్ ఇండియా పథకం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదా!

■ ఈ ఏడాది అక్టోబర్ వరకు మూతపడ్డ 11,223 స్టార్టప్ కంపెనీలు
■ బీ2సీ ఈ-కామర్స్ రంగంలోనే అత్యధికం.. స్టార్టప్‌లకు సవాళ్లు..

జయభేరి, న్యూఢిల్లీ అక్టోబర్ 25 :

కేంద్రంలోని మోదీ సర్కారు 2016లో ఆర్భాటంగా ప్రారంభించిన స్టార్టప్ ఇండియా పథకం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. క్షేత్రస్థాయిలో పరిస్థితి దారుణంగా ఉన్నది. భారీ సంఖ్యలో స్టార్టప్‌లు మూతపడుతున్నాయి. ఈ ఏడాది అక్టోబర్ వరకు 11,223 స్టార్టప్ కంపెనీలు మూతపడ్డాయంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం అవుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో బెంగళూరుకు చెందిన ఓ లాజిస్టిక్స్ స్టార్టప్ తన ఉద్యోగులకు ఓ రెండు లైన్ల ఈమెయిల్ పంపించింది. అందులో సబ్జెక్ట్ దగ్గర వైండింగ్ డౌన్(మూసేస్తున్నాము) అని ఆ కంపెనీ రాసింది. నాలుగేళ్లలో కేవలం నాలుగైదు ప్రాజెక్టులను మాత్రమే సంపాదించుకున్న ఆ కంపెనీ ఇక మూసేయడమే మంచిదని నిర్ణయించుకుంది. అలా మూసివేతకు గురైన కంపెనీలు వేల సంఖ్యలో ఉన్నాయి. కొన్ని సంవత్సరాలు మనుగడ సాగించి మూతపడగా మరికొన్ని ప్రారంభించిన కొన్ని నెలలకే కాలగర్భంలో కలిసిపోయాయి.




**స్టార్టప్‌లకు సవాళ్లు..**

2025లో అక్టోబర్ వరకు 11,223 స్టార్టప్‌లు దేశంలో మూతపడినట్లు ట్రాక్సన్ గణంకాలు చెబుతున్నాయి. 2024లో 8,649 స్టార్టప్‌లు మూతపడ్డాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 30 శాతం అధికంగా స్టార్టప్‌లు మూతపడ్డాయి. ఈ ఏడాది మూతపడిన ప్రముఖ స్టార్టప్‌లలో ఫై, హైక్, బీప్‌కార్ట్, ఆస్ట్రీ, ఓమ్ మొబిలిటీ, కోడ్ పారట్, బ్రలిప్, సబ్బల్ లే, ఓటీపీ, లాగ్ 9 మెటీరియల్, ఏఎన్ఎస్ కామర్స్ వంటివి ఉన్నాయి. తాము అనుకున్న లక్ష్యాలకు చేరువ కాలేకపోవడం, రెగ్యులేటరీ సమస్యలు, ఎక్కువ కాలం నిరీక్షించేందుకు అవసరమైన ఆర్థిక వనరులు లేకపోవడం మొదలైనవి స్టార్టప్‌ల మూసివేత వెనుక ఉన్న కొన్ని ప్రధాన కారణాలని తెలుస్తోంది. బీ2సీ((బిజినెస్ టు కన్జ్యూమర్) ఈ కామర్స్‌లోనే అత్యధిక మూసివేతలు చోటుచేసుకున్నట్లు ట్రాక్సన్ సహ వ్యవస్థాపకురాలు నేహా సింగ్ తెలిపారు. బీసీసీ ఈకామర్స్‌లో 5,776 స్టార్టప్‌లు మూతపడగా ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్‌లో 4174, సాస్(సాఫ్ట్‌వేర్ యాజ్ ఏ సర్వీస్)లో 2,785 మూసివేతలు జరిగాయని ఆమె తెలిపారు.

తమ ప్రొడక్ట్‌ని మార్కెట్‌కి తగ్గట్టుగా తయారుచేయడంలో, స్థిరమైన వ్యాపార విధానాలను రూపొందించడంలో స్టార్టప్‌లు ఎదుర్కొంటున్న సవాళ్లను ఈ మూసివేతలు రుజువు చేస్తున్నాయని ఆమె చెప్పారు. వినియోగదారుడికి సంబంధించిన వ్యాపారాలలో కస్టమర్‌కు కల్పించే ప్రయోజనాలు ఎక్కువగా ఉండడం, అందుకు తగ్గట్టుగా ఆదాయం కనిపించకపోవడం, వ్యాపారాన్ని కొనసాగించేందుకు నిధుల లేమి వంటి ప్రధాన కారణాలుగా ఆమె తెలిపారు.

**బీ2సీ ఈ-కామర్స్ రంగంలోనే అత్యధికం..**

ఒకనాడు స్టార్టప్‌లు పెద్దసంఖ్యలో స్థాపించేందుకు కేంద్ర స్థానంగా ఉన్న బీ2సీ ఈకామర్స్ రంగంలోనే ఇప్పుడు సగానికి పైగా మూసివేతలు జరగడం గమనార్హం. వినియోగదారుడికి భారీ డిస్కౌంట్లు ఇవ్వడంపైనే మనుగడ సాధించాలనుకున్న కంపెనీలు తీవ్రంగా నష్టాల ఊబిలో చిక్కుకున్నాయి.

ఆదాయం లభించే మాడ్యూల్స్‌గా పరిగణించిన ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్, సాస్ కూడా షట్‌డౌన్ బారిన పడక తప్పలేదు. 4,174 ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్, 2785 సాస్ స్టార్టప్‌లు ఈ ఏడాది మూతపడినట్లు ట్రాక్సన్ వెల్లడించింది. ఇవిగాక ఫ్యాషన్ టెక్‌లో 840, హెచ్ఆర్ టెక్‌లో 846, ఎడ్యుకేషన్ ఐటీలో 549 స్టార్టప్ కంపెనీలు ఈ ఏడాది మూతపడ్డాయి.సమస్యలకు పరిష్కారాలను కనుగొనడం కోసం ఏర్పడిన ఈ కంపెనీలు కస్టమర్ అవసరాలను, వారి కొనుగోలు శక్తిని అంచనా వేయడంలో విఫలమయ్యాయి. ఇక హెల్త్‌కేర్ బుకింగ్ ప్లాట్‌ఫారాలలో 762 స్టార్టప్‌లు కనుమరుగయ్యాయి. ఇన్వెస్ట్‌మెంట్ టెక్‌లో 579, ఇంటర్నెట్ ఫస్ట్ బ్రాండ్స్‌లో 817 స్టార్టప్‌లు ఈ ఏడాది మూతపడ్డాయి. వందల స్టార్టప్‌లు మూతపడుతున్నా కేంద్ర ప్రభుత్వం ఆదుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మోదీ సర్కారు పథకాలు ఆరంభ శూరత్వంగానే మిగిలిపోతున్నాయని నెటిజన్లు విమర్శిస్తున్నారు.

# నిరంతరం రక్త దానం చేస్తా..

■ 24వ సారి రక్త దానం చేసిన అడ్డగూడూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి



జయభేరి, అడ్డగూడూర్ :

నిరంతరం రక్త దానం చేస్తా అని అడ్డగూడూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి అన్నారు శనివారం భువనగిరి జిల్లా పోలీస్ హెడ్ కోటర్స్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో అడ్డగూడూర్ ఎస్సై వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన పాల్గొని 24వ సారి రక్తదానం చేశారు ఈ సందర్భంగా బైరెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ అత్యవసర సమయంలో ప్రమాదాలు జరిగినప్పుడు మనం చేసే రక్తదానం అనేకమంది ప్రాణాలు నిలుపుతుందని అన్నారు, అందుకే ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అన్నారు రాష్ట్రంలో అనేక బ్లడ్ బ్యాంకు లో రక్తం కొరత ఉందని, అందువల్ల రక్తం అందుబాటులో లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కోరారు, ఈ సందర్భంగా 24వ సారి రక్తదానం చేసిన బైరెడ్డి సందీప్ రెడ్డిని పోలీస్ సిబ్బంది, యువకులు అభినందించారు.





# కళ్లు ఆరోగ్యంగా ఉండి కంటి చూపు మెరుగుపడాలంటే..

పూర్వం మనుషులకు వయస్సు మీద పడితేనే కంటి చూపు కాస్త మందగించేది. వృద్ధాప్యంలోనూ చాలా మందికి కంటి చూపు స్పష్టంగా ఉండేది. కానీ ఇప్పుడు అలా కాదు. చిన్న వయస్సులోనే చాలా మందికి కంటి చూపు మందగిస్తోంది. చిన్నారులు సైతం కళ్లద్దాలను ఉపయోగిస్తున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అయితే కంటి చూపు మందగించడానికి ప్రధానంగా మనం తీసుకునే ఆహారమే ముఖ్య కారణమని వైద్యులు అంటున్నారు. మనం తీసుకునే ఆహారాల వల్ల కంటి చూపు దెబ్బ తింటుందని వారు చెబుతున్నారు. అనారోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను ప్రస్తుతం చాలా మంది తింటున్నారు. వేపుళ్లు, ప్రాసెస్ చేయబడిన ఆహారాలు, మాంసం వంటి వాటిని అధికంగా తింటున్నారు. వీటిల్లో ఉండే అనారోగ్యకరమైన కొవ్వులు రక్త నాళాల్లో పేరుకుపోతాయి. ఇవి కళ్లకు రక్త సరఫరాను తగ్గిస్తాయి. దీని వల్ల కళ్లకు కావల్సిన పోషకాలు లభించవు. దీంతో కంటి చూపు మందగిస్తుంది. ఇలా మనం తీసుకునే ఆహారాలు కంటి చూపు లోపించేందుకు కారణమవుతున్నాయి.

### ఈ ఆహారాలు మానేయాలి..


వైట్ బ్రెడ్, పాస్తా, చక్కెర పానీయాలు, బేకరీ ఆహారాలను తీసుకుంటే షుగర్ లెవల్స్ అమాంతం పెరుగుతాయి. దీర్ఘకాలంలో షుగర్ లెవల్స్ అధికంగా ఉంటే కళ్లలో ఉండే రెటీనాలోని చిన్నపాటి రక్తనాళాలు దెబ్బ తింటాయి. దీని వల్ల డయాబెటిక్ రెటినోపతి వస్తుంది. దీంతో క్రమంగా కంటి చూపు మందగిస్తుంది. ఈ ఆహారాలు కూడా కంటి చూపు దెబ్బ తినేందుకు కారణం అవుతున్నాయి. ప్రస్తుతం చాలా మంది ఉప్పును కూడా అధికంగా తీసుకుంటున్నారు. దీని వల్ల బీపీ పెరిగితే కంటి రెటీనాపై ప్రభావం పడుతుంది. దీర్ఘకాలంలో ఇది కళ్లలో ద్రవాలు పేరుకుపోయేలా చేస్తుంది. దీని కారణంగా కళ్ల చుట్టూ వాపులకు గురవుతాయి. ఇది కూడా కంటి చూపుపై ప్రభావం చూపిస్తుంది. మద్యం అధికంగా సేవించే వారు తరచూ డీహైడ్రేషన్ బారిన పడుతుంటారు. దీని వల్ల కళ్లు తరచూ పొడిబారుతుంటాయి. దీర్ఘకాలంలో ఇది కంటి చూపు మందగించేందుకు, కళ్లలో శుక్లాలు ఏర్పడేందుకు కారణం అవుతుంది. పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కంటి చూపు మందగిస్తుంది.

### వీటిని తీసుకోవాలి..

కంటి చూపు పెరిగేలా చేసేందుకు కూడా మనం ఆహారాలపైనే ఎక్కువగా ఆధారపడాల్సి ఉంటుంది. ముఖ్యంగా విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఇవి కంటి సమస్యలను తగ్గిస్తాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. పాలకూర, తోటకూర, పుదీనా, కొత్తిమీర వంటి ఆకుకూరలను ఆహారంలో భాగం చేసుకుంటే లుటీన్, జియాజాంతిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి హానికర కిరణాల బారి నుంచి కళ్లను రక్షించడమే కాదు, కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. కళ్లలో శుక్లాలు రాకుండా చూస్తాయి. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. నారింజ, క్యారెట్లు, చిలగడదుంపలు, గుమ్మడికాయలను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా ఎంతో మేలు జరుగుతుంది. వీటిల్లో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది. మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. దీని వల్ల కంటి చూపు పెరుగుతుంది. ముఖ్యంగా కళ్లలోని కార్నియా సురక్షితంగా ఉంటుంది. రేచీకటి తగ్గుతుంది.

### ఇవి కూడా మేలు చేస్తాయి..

చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి కళ్ల రెటీనాను సంరక్షిస్తాయి. కళ్లు పొడిబారకుండా చూస్తాయి. కళ్లలో ఎప్పుడూ ద్రవాలు ఉండేలా చేస్తాయి. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను సైతం కలిగి ఉంటాయి. ఇవి కళ్లలో ఉండే రక్త నాళాలను సంరక్షిస్తాయి. ఆయా రక్త నాళాలు వాపులకు గురికాకుండా చూస్తాయి. దీంతో కళ్లు ఆరోగ్యంగా, సురక్షితంగా ఉంటాయి. బాదంపప్పు, వాల్ నట్స్, అవిసె గింజలలో విటమిన్ ఇ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. విటమిన్ ఇ వల్ల కళ్లలోని కణాలు సురక్షితంగా ఉంటాయి. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. కళ్ల ఆరోగ్యానికి కోడిగుడ్లు, పప్పు దినుసులు, శనగలు వంటి ఆహారాలను కూడా తినవచ్చు. వీటిల్లో ఉండే ప్రోటీన్లు కళ్లను రక్షిస్తాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. ఇలా పలు రకాల ఆహారాలను రోజూ తీసుకుంటూ ఉంటే కళ్లకు జరిగే నష్టాన్ని నివారించవచ్చు. కంటి చూపు మెరుగు పడి కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.



# మీ జుట్టు వేగంగా.. బలంగా పెరగాలంటే...

**శరీరానికి పూర్తి ప్రొటీన్, విటమిన్లు, ఖనిజాలు, ముఖ్యమైన అమైనో ఆమ్లాలు లభిస్తే, జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. వాటి పెరుగుదల కూడా బాగుంటుంది. ఒక నివేదిక ప్రకారం, జుట్టు బలం, మెరుపు, వేగంగా పెరగడానికి సమతుల్య ఆహారం అవసరం. అందువల్ల, మీరు జుట్టు వేగంగా పెరగాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు తప్పక తినాలని నిపుణులు చెబుతున్నారు.**

**జుట్టు పెరుగుదలకు సూపర్ ఫుడ్స్:** జుట్టు వేగంగా పెరగడానికి పోషకాహారం ప్రత్యేక ప్రాముఖ్యత కలిగి ఉంది. సరైన ఆహారం లేకపోవడం, ఒత్తిడి, మారుతున్న జీవనశైలి కారణంగా జుట్టు రాలడం సమస్య వేగంగా పెరుగుతోంది. పరిశోధన ప్రకారం, మన జుట్టులో 90శాతం ప్రోటీన్ అంటే కెరాటిన్‌తో తయారవుతుంది. శరీరానికి పూర్తి ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు, ముఖ్యమైన అమైనో ఆమ్లాలు లభిస్తే, జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. వాటి పెరుగుదల కూడా బాగుంటుంది. ఒక నివేదిక ప్రకారం, జుట్టు బలం, మెరుపు, వేగంగా పెరగడానికి సమతుల్య ఆహారం అవసరం. అందువల్ల, మీరు జుట్టు వేగంగా పెరగాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు తప్పక తినాలని నిపుణులు చెబుతున్నారు.

1. **గుడ్డు** – గుడ్లలో ప్రోటీన్, బయోటిన్, జింక్ పుష్కలంగా ఉంటాయి. జుట్టు నిర్మాణానికి ప్రోటీన్ అవసరం. అంటే కెరాటిన్. బయోటిన్ జుట్టును బలపరుస్తుంది. దాని కొత్త పెరుగుదలను వేగవంతం చేస్తుంది. జింక్ నెత్తిమీద చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.
2. **పాలకూర** – పాలకూరలో ఫోలేట్‌తో పాటు ఇనుము, విటమిన్ ఎ, సి ఉంటాయి. శరీరానికి ఆక్సిజన్ సరఫరా చేయడం ద్వారా ఇనుము జుట్టు మూలాలను బలపరుస్తుంది. విటమిన్ ఎ, సి తలపై సహజ నూనె అంటే సెబమ్ ఏర్పడటానికి సహాయపడతాయి. ఇది జుట్టు పొడిబారడాన్ని తగ్గిస్తుంది.
3. **బెర్రీలు** – స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్బెర్రీస్ వంటి బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టు కణాలను ఫ్రీరాడికల్ నష్టం నుండి రక్షిస్తాయి. జుట్టు విచ్ఛిన్నతను నిరోధించే కొల్లాజెన్‌ను నిర్మించడంలో సహాయపడతాయి.
4. **చేపలు** – సాల్మన్, సార్డిన్ వంటి చేపలలో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ డి, ప్రోటీన్లు లభిస్తాయి.. ఇవి జుట్టు మూలాలను బలోపేతం చేస్తాయి. కొత్త జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తాయి. ఒమేగా 3 జుట్టు పొడిగా మారడానికి అనుమతించదు.
5. **వాల్‌నట్స్** – వాల్‌నట్స్ ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ ఇ, బయోటిన్‌లకు చాలా మంచి మూలం. అవి జుట్టు కణాలలో వాపును తగ్గిస్తాయి. బలాన్ని పెంచుతాయి. బయోటిన్ జుట్టు రాలడాన్ని నివారిస్తుంది.
6. **క్యారెట్లు** – క్యారెట్లలో బీటాకెరోటిన్, విటమిన్ ఎ ఉంటాయి. ఇవి తల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. జుట్టుకు సహజమైన మెరుపును తెస్తాయి. విటమిన్ ఎ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. జుట్టు విరిగిపోకుండా, రాలకుండా నిరోధిస్తుంది.
7. **విత్తనాలు** – గుమ్మడికాయ, అవిసె, చియా వంటి విత్తనాలలో జింక్, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ బి పుష్కలంగా ఉంటాయి. అవి జుట్టు ఆకృతిని మెరుగుపరుస్తాయి. కొత్త పెరుగుదలను వేగవంతం చేస్తాయి.
8. **బీన్స్** – బీన్స్ వంటి ఆహారాలు అంటే కిడ్నీ బీన్స్, చిక్‌పీస్, బ్లాక్ ఐడ్ బఠానీలు ప్రోటీన్, ఐరన్, బయోటిన్‌తో సమృద్ధిగా ఉంటాయి. ఇవి శాఖాహారులకు జుట్టుకు ఉత్తమమైన ఆహారాలు.
9. **చిలగడదుంప** – చిలగడదుంపలో బీటాకెరోటిన్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారి జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తుంది. ఇది తల చర్మం సహజ తేమను కూడా నిర్వహిస్తుంది.

(NOTE: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)



# ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల కిడ్నీలు శుభ్రం, ఆరోగ్యం

మన శరీరంలో ఎప్పటికప్పుడు ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను కిడ్నీలు మూత్రం ద్వారా బయటకు పంపిస్తాయి. దీంతో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోకుండా ఉంటాయి. ఆరోగ్యంగా ఉంటాము. అయితే మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి, దీర్ఘకాలిక వ్యాధులు, వాడే మందులు వంటి కారణాల వల్ల మన కిడ్నీల పనితీరు మందగిస్తుంది. దీంతో వ్యర్థాలను కిడ్నీలు సరిగ్గా బయటకు పంపలేకపోతాయి. దీని వల్ల దీర్ఘకాలంలో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. ఇవి అనేక వ్యాధులను కలగజేస్తాయి. అందువల్ల కిడ్నీలను మనం ఆరోగ్యంగా ఉంచుకోవాలి. కిడ్నీలు ఎప్పటికప్పుడు వ్యర్థాలను బయటకు పంపిస్తూ శుభ్రంగా ఉండాలి. అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కిడ్నీలను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. దీని వల్ల ఇతర వ్యాధులు రాకుండా కూడా అడ్డుకోవచ్చు.

### కొబ్బరినీళ్లు, యాపిల్ సైడర్ వెనిగర్..

కొబ్బరినీళ్లను రోజూ తాగడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల శిరోజాలు, చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కిడ్నీ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. కిడ్నీలు శుభ్రంగా మారుతాయి. కొబ్బరినీళ్లలో ఉండే ఎలక్ట్రోలైట్స్ కిడ్నీలను సురక్షితంగా ఉంచుతాయి. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగుతుంటే కిడ్నీలు క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే బరువు తగ్గేందుకు కూడా ఇది ఎంతగానో పనిచేస్తుంది. షుగర్, కొలెస్ట్రాల్ స్థాయిలను సైతం అదుపులో ఉంచుతుంది. ఇక కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచేందుకు గాను పలు పండ్లు కూడా సహాయం చేస్తాయి. స్ట్రాబెర్రీలు, చెర్రీలు, యాపిల్స్, క్రాన్ బెర్రీలు, ద్రాక్ష, పైనాపిల్ వంటి పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

### ఈ ఆహారాలు కూడా అవసరమే..

అరటి పండ్లు, నారింజ పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని సోడియం స్థాయిలను తగ్గిస్తుంది. దీని వల్ల కిడ్నీలు శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కాలిఫ్లవర్, క్యాబేజీ, ఎరుపు రంగు క్యాప్సికం, ముల్లంగి వంటి కూరగాయలను తింటున్నా కూడా కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కోడిగుడ్డు తెల్లసొన, స్కిన్‌లెస్ చికెన్, చేపలు, ఆలివ్ ఆయిల్, వెల్లుల్లి, ఉల్లిపాయలు వంటి ఆహారాలను కూడా తీసుకోవచ్చు. అయితే కిడ్నీలు ఎల్లప్పుడూ శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండేందుకు గాను ఆహారంలో ఉప్పు తీసుకోవడం తగ్గించాలి. సోడియం తక్కువగా ఉండే ఆహారాలను తినాలి. మద్యం సేవించడం, పొగ తాగడం మానేయాలి. ఆకుకూరలు, కూరగాయలను, పండ్లను తినేందుకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి. అలాగే రోజూ నీళ్లను తగిన మోతాదులో తాగాలి. ఇలా ఆహారపు అలవాట్లను పాటిస్తుంటే కిడ్నీలు శుభ్రంగా ఆరోగ్యంగా ఉంటాయి.

### బీట్ రూట్, నిమ్మరసం..

మనం బీట్‌రూట్‌ను అప్పుడప్పుడు తింటుంటాం. కానీ బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో కచ్చితంగా భాగం చేసుకోవాలి. బీట్ రూట్‌లో పొటాషియం, నైట్రేట్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కిడ్నీలను శుభ్రం చేసి ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ ఒక కప్పు బీట్ రూట్ ముక్కలను తింటుండాలి. లేదా ఒక కప్పు బీట్ రూట్ జ్యూస్‌ను అయినా తాగవచ్చు. దీని వల్ల కిడ్నీల ఆరోగ్యం మెరుగు పడుతుంది. కిడ్నీ వ్యాధులు రాకుండా ఉంటాయి. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి నిమ్మరసం కూడా ఎంతగానో పని చేస్తుంది. నిమ్మరసంలో విటమిన్ సి ఉంటుంది. ఇది కిడ్నీలను శుభ్రం చేస్తుంది. కిడ్నీ స్టోన్లు ఏర్పడకుండా రక్షిస్తుంది. కిడ్నీల పనితీరు మెరుగు పడేలా చేస్తుంది. అదేవిధంగా అల్లం రసం కూడా ఎంతగానో మేలు చేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే అల్లం రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.





## భారీ రికార్డు దిశగా దూసుకెళ్తున్న ‘కాంతారా: చాప్టర్ 1’..


దసరా శుభాకాంక్షలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కన్నడ చిత్రం ‘కాంతారా: చాప్టర్ 1’ సినిమా ఇప్పుడు బాక్సాఫీసు వద్ద కొత్త చరిత్ర సృష్టిస్తోంది. దర్శకుడు, హీరోగా రిషబ్ శెట్టి రూపొందించిన ఈ సినిమా థియేటర్లలో ఘన విజయం సాధించి సూపర్‌హిట్ టాక్ సొంతం చేసుకుంది. తాజా సమాచారం ప్రకారం, ‘కాంతారా: చాప్టర్ 1’ ఈ ఏడాది భారతీయ సినిమాల్లో అత్యధిక గ్రాస్ వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇప్పటి వరకు రూ. 828 కోట్ల పైగా కలెక్షన్లు రాబట్టింది. కన్నడ భాషలో విడుదలైన ఈ సినిమా, కంటెంట్ పరంగా మాత్రమే కాకుండా కమర్షియల్ పరంగానూ రికార్డులను తిరగరాస్తోంది. స్థానికంగా కూడా ఈ సినిమా ఘనత సాధించింది. రూ. 250 కోట్ల క్లబ్‌లోకి అడుగు పెట్టిన తొలి కన్నడ చిత్రంగా నిలిచింది. మంచి కథ, అద్భుతమైన విజువల్స్, భావోద్వేగాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. కేవలం దక్షిణ రాష్ట్రాల్లోనే కాకుండా, మహారాష్ట్రలో కూడా ఈ సినిమా ప్రభంజనం సృష్టిస్తోంది. గతంలో ‘పుష్ప 2: ది రూల్’ రూ. 256 కోట్ల గ్రాస్ సాధించగా, ఇప్పుడు ‘కాంతారా: చాప్టర్ 1’ ఆ రికార్డును బ్రేక్ చేసి కొత్త మైలురాయిని నెలకొల్పింది. Hombale Films నిర్మించిన ఈ చిత్రంలో యువ నటి రుక్మిణి వసంత్ కీలక పాత్రలో నటించి ఆకట్టుకున్నారు. సంగీతాన్ని అజనీష్ లోకనాథ్ అందించగా, ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకి మరింత బలాన్ని ఇచ్చింది. సినిమాకి వస్తున్న పాజిటివ్ టాక్ వల్ల ప్రేక్షకులు థియేటర్లకు భారీగా తరలివస్తున్నారు. కథ, డైలాగులు, సంగీతం, విజువల్స్ అన్నీ కలగలిసి ఈ సినిమాను ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం కల్పించాయి. ప్రస్తుతం ఈ సినిమా తెలుగు, తమిళం, హిందీ, మలయాళం భాషల్లో కూడా ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. మొత్తానికి, రిషబ్ శెట్టి సృష్టించిన ఈ “కాంతారా ఫినామినన్” దేశవ్యాప్తంగా కొనసాగుతోంది. రోజురోజుకు వసూళ్లు పెరుగుతున్న నేపథ్యంలో ఈ సినిమా భారతీయ సినిమా చరిత్రలో సరికొత్త చరిత్ర సృష్టించడం ఖాయంగా కనిపిస్తుంది.

## వరుణ్‌తేజ్ హారర్ కామెడీ



వరుణ్‌తేజ్ కథానాయకుడిగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతున్న విషయం తెలిసిందే. ‘VT 15’ వర్కింగ్ టైటిల్. యూవీ క్రియేషన్స్, ఫస్ట్‌ఫ్రేమ్ ఎంటర్‌టైన్మెంట్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతున్నది. వరుణ్‌తేజ్‌తోపాటు ముఖ్య తారాగణంపై ఇంపార్టెంట్ సీన్స్‌ని తెరకెక్కిస్తున్నారు. వరుణ్ కెరీర్‌లోనే ఇది ప్రత్యేకమైన సినిమా అనీ, ఇండియన్, కొరియన్ బ్యాక్‌డ్రాప్‌లో హారర్ కామెడీతో ఈ సినిమా సాగుతుందని, యూనిక్ కాన్సెప్ట్‌తో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌గా పానిండియా స్థాయిలో సినిమాను నిర్మిస్తున్నామని మేకర్స్ తెలిపారు.

ఇండియాతోపాటు విదేశాల్లో మూడు మేజర్ షెడ్యూల్స్ పూర్తయ్యాయని, త్వరలోనే ఎక్సైటింగ్ అప్డేడ్స్‌తో వస్తామని మేకర్స్ చెప్పారు. రితికా నాయక్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో కమెడియన్ సత్య కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: తమన్.



## దెబ్బకు బ్రేక్ తీసుకున్న బ్యూటీ..

తెలుగులో చాలా మంది చైల్డ్ ఆర్టిస్ట్‌లు తమ నటనతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పదుల సంఖ్యలో చైల్డ్ ఆర్టిస్ట్ సినిమాలుగా చేసి ఇప్పుడు హీరో, హీరోయిన్స్ గా మారిన వారు చాలా మంది ఉన్నారు. వారిలో ఈ ముద్దుగుమ్మ ఒకరు ఆమె కావ్య కళ్యాణ్ రామ్. ఈ చిన్నది చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎన్నో సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. గంగోత్రి సినిమాతో చైల్డ్ ఆర్టిస్ట్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ అమ్మడు. ఇక ఇప్పుడు హీరోయిన్ గా మారి సినిమాలు చేస్తుంది. మసూద సినిమాతో హీరోయిన్ గా మారింది కావ్య కళ్యాణ్ రామ్. తొలి సినిమాతోనే హీరోయిన్ గా ఆకట్టుకుంది. తన నటనతో మెప్పించింది ఈ చిన్నది. ఆతర్వాత వేణు దర్శకత్వంలో బలగం సినిమాలో నటించింది. బలగం సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఆతర్వాత ఆమె హీరోయిన్ గా చేసిన ఉస్తాద్ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమా తర్వాత కావ్య సినిమాలకు గ్యాప్ తీసుకుంది. సోషల్ మీడియాతోనే ఎక్కువ సమయం గడుపుతుంది.



## కొత్త బ్యూటీ దొరికేసింది మావ...

ప్రముఖ నటి రోజా ఇప్పుడు రాజకీయాల్లో బిజీగా ఉంటున్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైసీపీలో కీలక నేతగా వ్యవహరిస్తున్నారు. వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆమె జగన్ హయాంలో మంత్రిగా పనిచేశారు. అయితే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె ఓటమిపాలయ్యారు. అయినా అధికార పార్టీపై విమర్శలు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారామె. ఇదిలా ఉంటే రోజా బాటలోనే ఆమె కూతురు అన్షు మాలిక కూడా పయనిస్తున్నట్లు తెలుస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఆమె తన అందంతో ఇప్పటికే మంచి క్రేజ్ ను సొంతం చేసుకుంది. త్వరలోనే సినిమా ఇండస్ట్రీలోకి కూడా అడుగు పెట్టనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఓ ప్రముఖ బ్యానర్‌తో అన్షు సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టనుందని రూమర్లు వినిపిస్తున్నాయి. అయితే అన్షు మాలిక సినీ రంగ ప్రవేశంపై ఆమె కుటుంబ సభ్యుల నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ విషయం పక్కన పెడితే సినిమాల్లోకి రాకుండానే అవార్డుల మీద అవార్డులు గెల్చుకుంటోంది అన్షు. వెబ్ డెవలపర్‌గా, కంటెంట్ క్రియేటర్‌గా మంచి పేరు సంపాదిస్తోంది రోజా కూతురు. అంతేకాదు రైటర్‌గా కూడా సత్తా చాటుతోంది. తన మల్టీ ట్యాలెంట్‌తో ఎన్నో పురస్కారాలు, ప్రశంసలు అందుకుంటోంది. ఈ అమ్మడు విదేశాల్లో ఉంటుంది. అక్కడనుంచి రకరకాల ఫోటోలు షేర్ చేస్తుంది. త్వరలోనే ఈ అమ్మడు సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. తాజాగా అన్షు షేర్ చేసిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. క్యూట్ ఫొటోలతో పాటు గ్లామరస్ ఫోటోలు పంచుకుంది ఈ బ్యూటీ. ఈ ఫోటోలు చూసి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. బ్యూటీ ఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు కుర్రాళ్ళు. ఈ ఫోటోలపై మీరూ ఓ లుక్కేయండి.

## చిరంజీవిని కలిసిన తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు.. జర్నలిస్టుల సంక్షేమంపై చర్చ



కొత్తగా ఎన్నికైన తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (TFJA) కమిటీ సభ్యులు మెగాస్టార్ చిరంజీవిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు తమ అసోసియేషన్ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను మెగాస్టార్‌కు వివరించారు.TFJA సభ్యులు మాట్లాడుతూ, సినిమా జర్నలిస్టుల సంక్షేమం కోసం హెల్త్ ఇన్సూరెన్స్, యాక్సిడెంటల్ పాలసీ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదం లేదా అనారోగ్యం వచ్చినప్పుడు సహాయం అందించడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. అలాగే భవిష్యత్తులో జర్నలిస్టుల కోసం హౌసింగ్ సొసైటీ, క్లబ్ హౌస్ ఏర్పాటుకు కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. సినిమా రంగంలో కష్టపడే జర్నలిస్టుల కోసం TFJA చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలను చిరంజీవి అభినందించారు. అసోసియేషన్ పనితీరుపై ప్రశంసలు కురిపించిన ఆయన, జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలకు తనవంతు సహాయం ఎప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవిని కలిసిన వారిలో TFJA అధ్యక్షుడు వై.జె. రాంబాబు, ప్రధాన కార్యదర్శి ప్రసాదం రఘు, కోశాధికారి సురేంద్ర కుమార్ నాయుడు, అలాగే ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సినిమా రంగంలో జర్నలిస్టుల శ్రేయస్సు కోసం TFJA చేస్తున్న కృషిని మెగాస్టార్ ప్రశంసించడంతో, అసోసియేషన్ సభ్యుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

ఇక చిరంజీవి సినిమాల విషయానికి వస్తే ఆయన ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మన శంకర వరప్రసాద్ గారు సినిమాతో బిజీగా ఉన్నారు. ఈ చిత్రంలో నయనతార కథానాయికగా నటిస్తుంది. మూవీని సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నారు. మరోవైపు విశ్వంభర చిత్రం కూడా వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ రెండు సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**